# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 137 | శుక్రవారం 16-05-2025 | పేజీలు : 12 | వెల - 3






## ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం.. కూటమి మధ్య చిచ్చుపెట్టే వైసీపీ కుట్రలను తిప్పికొట్టండి

పార్టీ కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదు..

'అనంత' కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేశ్

ఉత్తమ కార్యకర్తల కుటుంబ సభ్యులకు సత్కారం



### ఉద్యోగుల బదిలీలకు

## గ్రీన్ సిగ్నల్

నేటి నుంచి జూన్ 2 వరకు ట్రాన్స్‌ఫర్లు

మే 31 నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తయితే తప్పనిసరి

ఉమ్మడి జిల్లాలు యూనిట్‌గా ప్రక్రియ జూన్ 3 నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 16 నుంచి జూన్ 2 వరకు బదిలీలు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ మార్గదర్శకాలతో గురువారం ఉత్తర్వులు




మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి, అక్రమాలకు బ్రేక్ పడేలా, మొక్కుబడి సామాజిక తనిఖీలకు స్వస్తి పలికే దిశగా నిరంతరం ఉపాధిపై నిఘా పెట్టే విధంగా చర్యలు మొదలయ్యాయి. గ్రామీ ణ ప్రాంతాల్లో వలసలను నివారిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఉపాధిహామీ పనులను పర్యవేక్షించేందుకు గ్రామ పంచాయతీల వారీగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సర్క్యులర్‌లు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామపంచాయతీల్లో ఐదుగురు సభ్యులతో కూడిన వీఎంసీ కమిటీల ఏర్పాటు మొదలుపెట్టారు. నిఘా పర్యవేక్షణగా ఉండే కమిటీల్లో మండల ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, మహిళ సంఘం, స్వఛ్ఛంద సంస్థ, ఉపాధి కూలీల నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. ఇందులో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సభ్యులు రిసోర్స్‌పర్సన్‌లు, స్వఛ్ఛంద క్లబ్‌లలోని సభ్యులు కమిటీల్లో ఉంటారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ కమిటీలు ఆరు నెలల పాటు పనిచేయనున్నాయి.

## తిరిగొస్తాం.. సాయం చేయండి

ఎడారిలో తల్లిబిడ్డల వీసా గోడు



# రెండు కోట్ల ఉద్యోగాలెప్పుడు?

### నేతల సంఘీభావం

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేపడతారంటూ ప్రధాని నరేంద్రమోదీని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా సూటిగా ప్రశ్నించారు. తిరుపతిలో గురువారం సాయంత్రం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ మహాసభల్లో ఆయన ప్రసంగించారు. ఈ హామీ నెరవేర్చి ఉంటే యువతకు ఉపాధి దక్కేదన్నారు. కేంద్రం తీరువల్ల డిగ్రీ పట్టాలు తీసుకొని కోట్లాది మంది యువత రోడ్డుపై పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.







32,271 కోట్ల పెట్టుబడులు 35,371 ఉద్యోగాలు

తయారీ, పర్యాటకం, ఇంధన రంగాల్లో 19 ప్రతిపాదనలకు ఆమోదం

చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ భేటీ

డ్యాష్‌బోర్డు ద్వారా పురోగతిపై పర్యవేక్షణ

శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం దాకా నిరంతర పరిశీలన బాధ్యత అధికారులదే

పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి

6 ఎస్ఐపీబీ సమావేశాల్లో 76 ప్రాజెక్టులు

మొత్తం 4,95,796 కోట్ల పెట్టుబడులు, 4.5 లక్షల ఉద్యోగాలు

పర్యాటక అభివృద్ధికి 50 వేల హోటల్ రూమ్‌లు అందుబాటులోకి తేవాలి: సీఎం

2లో

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసకు ఆకర్షితులవుతున్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆరో రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో మొత్తం రూ.32,271 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను ఆమోదించారు. ఈ పెట్టుబడులు వాస్తవ రూ పం దాలిస్తే 35,371 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. తయారీ, పర్యాటకం, ఇంధనం రంగాల్లో 19 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. గడచిన ఐదేళ్లూ జగన్ ప్రభుత్వంలో పరిశ్రమల స్థాపనకు వెనకడుగు వేసిన పారిశ్రామికవేత్తలు.. కూటమి అధికారంలోకి వచ్చాక పెట్టుబడులు పెడతామంటూ ప్రతిపాదనలు చేస్తున్నారు. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల ప్రతిపాదనల వివరాలు...

**భారీ పరిశ్రమలు** అగ్రి కెమికల్స్, ఫైన్ అండ్ స్పెషాలిటీ కెమికల్స్ తయారీ పరిశ్రమకు గ్రీన్‌ఫీల్డ్ సదుపాయం కల్పించడం కోసం డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 7,608 ఎకరాలు కేటాయించాలని నిర?యించారు. ఈ ప్రాజెక్టు కోసం డెక్కన్ ఫైన్ కెమికల్స్ రూ.2,560 కోట్లు పెట్టుబడి పెడుతుంది. 1800 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్‌ను స్థాపించేందుకు ఆమో దం తెలిపారు. బీఈఎల్ రూ.1400 కోట్ల పెట్టుబడి పెడుతుంది. 800 మందికి ఉద్యోగాలు దక్కుతాయి.




'సంపద స ృష్టిస్తాం' అని అధి కారంలోకి వచ్చిన చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఆదాయం తగ్గిపో తోందట! అప్పులే తప్ప ఆదాయం లేదట! వైసీపీ హయాంలో మాత్రం అంతా భేషుగ్గా వెలిగిపోయిందట! ఇవి.. జగన్ రోత పత్రిక రాసిన రాతలు! ఆదాయం తగ్గడం నిజమే! కానీ... అది రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కాదు! జగన్ సొంత ఆదాయం. ఆయన అధికారంలో ఉన్నప్పుడు సొంత మీడియాకు అడ్డగోలుగా ప్రకటనల రూపంలో కొన్ని వందల కోట్లు సమర్పించుకున్నారు. ఇక మద్యం, ఇసుకలో వేల కోట్లు ముడుపుల ఆరోపణలు సరేసరి! వెరసి... జగన్ సొంత ఆదాయం పడిపోయింది. ఆయన రోత పత్రిక చెప్పినట్లుగా... రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. పైగా పెరిగింది.

### అర్ధసత్యాలు... వక్రీకరణలు..

జగన్ హయాంలో 2023-24తో పోలిస్తే.. చంద్రబాబు పాలనలో 2024-25లో రెవెన్యూ రాబడి, కేంద్ర గ్రాంట్లు తగ్గాయంటూ రోతపత్రిక గురువారం అబద్ధాలు వల్లె వేసింది. 2024-25 గణాంకాలను కాగ్ వెల్లడించిందంటూ అర్ధ సత్యాలు, అసత్యాలతో మభ్యపెట్టే యత్నం చేసింది. 'జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2023-24లో రెవెన్యూరాబడి రూ. 1,73,963 కోట్లు. చంద్రబాబు సీఎం అయ్యాక 2024-25లో రెవెన్యూ రాబడి రూ.1,68,443 కోట్లు. ఏడాదిలో రెవెన్యూ రాబడి రూ.5,520 కోట్లు పడిపోయింది' అని రాసింది. వాస్తవం ఏంటంటే... రాష్ట్ర విభజన తర్వాత 2014-15 నుంచి కేంద్రం నుంచి రావాల్సిన రెవెన్యూ లోటు గ్రాంటు 2023-24లో రూ.10,460 కోట్లు వచ్చింది. దీనికి తోడు 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు 2023-24లో రూ.2,691 కోట్ల నిధులు వచ్చాయి. ఆ ఆర్థిక సంఘం నుంచి కొన్నేళ్లపాటు రావాల్సిన నిధులన్నింటినీ... ఎన్నికల ముందు జగన్ సర్కారు

జగన్ పత్రిక రోత రాతలు..

ఆదాయం తగ్గిందంటూ అబద్ధాలు

2023-24లో రూ.10 వేలకోట్ల రెవెన్యూ గ్రాంటు

ఆర్థిక సంఘం నిధులూ వచ్చింది అప్పుడే

అవి మినహాయిస్తే రాబడి రూ.1,60,813 కోట్లు

2024-25లో 1,68,443 కోట్లకు పెరిగిన రాబడి

2లో

# ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి


'ఏడాది పాలనలో మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. పది మందికి చెప్పాలి' అని మంత్రి లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసిగా పనిచేయాలని సూచించారు. అనంతపురం జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజు గురువారం గుంతకల్లు నియోజకవర్గంలో పర్యటించారు. గుత్తి మండలం రామరాజుపల్లి సమీపంలో పార్టీ ఉత్తమ కార్యకర్తలు, శ్రేణులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ముందుగా 32 మంది ఉత్తమ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ... ఎన్నికల హామీ మేరకు రూ.4 వేల పింఛన్ ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించామని, చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చామని, రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నామని అన్నారు. ఈ ఏడాది జూన్‌లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తామని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళతామని అన్నారు. '16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున కంపెనీలు వచ్చాయి. అనంతపురానికి రూ.22వేల కోట్ల విలువైన భారీ సోలార్, విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టీసీఎస్ డెవల్‌పమెంట్ సెంటర్ వస్తోంది. రాబోవు ఐదేళ్లలో యువతకు ఉద్యోగాలు వస్తాయి' అని అన్నారు.

**వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి** 'మన ప్రభుత్వం పాఠశాలలను మూసివేస్తోందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఒక్క పాఠశాలనూ మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్‌కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో 45 లక్షల మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం 33 లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలొచ్చాయి. జనసేనతో కలిసి పోటీ చేశాం. భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం. మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. వైసీపీ నాయకులు మన మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. వారి విమర్శలు, ఆరోపణలను సమర్థంతంగా తిప్పికొట్టాలి. పార్టీ కేడర్ రెడ్‌బుక్ గురించి అడుగుతున్నారు. మన కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను. రెడ్‌బుక్‌ను మరువను. నా అంతకు నేనుగా ఎవరితో గొడవ పెట్టుకోను. మన జోలికి వస్తే మాత్రం వదలను. కార్యకర్తల బాగు కోసం నేను పనిచేస్తున్నాను. ఇది మన కుటుంబం.. మన పార్టీ. అన్యాయం జరిగితే నన్ను, పార్టీలోని ఇతర పెద్దలను కలవండి. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తా. పనిచేసే వారిని గుర్తిస్తా' అని లోకేశ్ అన్నారు.

**ఘనస్వాగతం** ప్రకాశం జిల్లా పర్యటన ముగించుకుని గుత్తి మండలం బేతాపల్లి వద్ద హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న లోకేశ్‌కు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సహా పలువురు ముఖ్యనేతలు స్వాగతం పలికారు.

**లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు** 'కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్న మమ్మల్ని అన్నలా ఆదుకున్నారు. మీరు చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం' అని గుంతకల్లు నియోజక వర్గానికి చెందిన టీడీపీ కార్యకర్త ప్రభాకర్ కుమార్తెలు పురందేశ్వరి, స్నేహలత.. మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేశ్ చేసిన సాయంతో తాను బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నానని పురందేశ్వరి, ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశానని స్నేహలత తెలిపారు. నంద్యాలలో పాదయాత్ర జరుగుతున్న సందర్భంలో ప్రభాకర్ భార్య, కూతుళ్లు లోకేశ్‌ను కలిసి వారి కష్టాలను చెప్పుకొన్నారు. ఆ సమయంలో ఇద్దరిని చదివిస్తానని లోకేశ్ మాట ఇచ్చారు. ఆ మాటను నిల ప్రభాకర్ కుటుంబం మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది. ఆ ఇద్దరు విద్యార్థినుల చదువు పూర్తయ్యే వరకు తాను అండగా ఉంటానని లోకేశ్ మరోసారి భరోసా ఇచ్చారు.

# కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలి





రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క
రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరిమణుల బృందం
అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం
గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 15 :** కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్కఅన్నారు. వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర / పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేకంగా పర్యవేక్షించారు. రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్ %డ% సౌండ్ షో ప్రదర్శించారు అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని , అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వం తో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి మనలను డయాస్ మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదరుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు



# రామప్ప ఆలయం తిలకించి. ప్రపంచ సుందరిమణుల ఫిదా..

**ఆలయంలో శిల్పకళను చూసి తన్మయత్వం..**
**భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా..చీరలు ధరించి..నుదుట కుంకుమ బొట్టుతో సందడి..**
**ఆలయంలో ప్రత్యేక పూజలు.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) మే 15** నిన్నటి రోజున ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన రామప్ప ఆలయాన్ని బుధవారం సాయంత్రం ప్రపంచ సుందరీమణులు సందర్శించారు.ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ దినకర ఎస్పీ శబరీష్ ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి రామప్ప ఆలయానికి 35 మంది ప్రపంచ సుందరిమణులు ప్రత్యేక బస్సుల్లో వచ్చారు. భారతీయ సంస్కృతికి ప్రతీకగా చీరలు ధరించి నుదుట కుంకుమతో వచ్చారు. సుందరిమణులు చీర కట్టుతో సందడి చేశారు. రామప్ప ఆలయ చెంత ముద్దుగుమ్మలు ముచ్చటగా సేద తీరారు. ఇక్కడి ప్రజలు అధికారులు సుందరి మనలను వింతగా తిలకించారు. కూచిపూడి, పేరిణి నాట్యం, గిరిజన నాట్య ప్రదర్శనలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం రామప్పలయంలోకి వెళ్లిన సుందరిమణుల ఆలయ అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయంలో దాదాపు రెండు గంటల పాటు ఉన్నారు. ఇటు ఓరుగల్లు, అటు రామప్పలో చారిత్మక నేపథ్యం, కట్టడాలు, నిర్మాణశైలి, కాకతీయుల పాలన, గొలుకుకట్టు చెరువుల నిర్మాణం తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను తెలుసుకొని శిల్పకలను స్వయంగా తిలకించారు. ఆలయ చరిత్ర శిల్పకలను చూసి తన్మయత్నం చెందారు. రామప్ప చెంత మిస్ వరల్డ్ పోటీ దారులు అబ్బురపడ్డారూ. ప్రభుత్వ ఆతిథ్యం అధికారుల సహకారం పై, ప్రశంసలు కురిపించారు. రామప్ప ఆలయ ఆవరణలో మ్యూజిక్ సింఫనీ. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పేరిణి శివతాండవంతో పాటు పలు నృత్య ప్రదర్శనలు కళాకారులు అదుతేంగా నిర్వహించారు. ఆలయంలో సుందరి మనులతో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడారు. వారితో కలిసి ఫోటోషూట్ లో పాల్గొన్నారు. మంత్రి వారికి ఆత్మీయంగా మాట్లాడారు రామప్ప ఆలయ విశిష్టతను టూరిజం గైడ్లు. వివరించారు..రామప్ప ఆలయంలో ప్రపంచ సుందరిమణులు సాంప్రదాయ పూజల్లో పాల్గొన్నారు ఆలయం అంతటినీ కలియతిరి గారు. ఫోటోలు దిగారు సెల్ఫీలు తీసుకున్నారు. ఆలయ చరిత్ర శిల్పకలను చూసి మంత్రముగ్ధులయ్యారు. వరంగల్, ములుగు జిల్లాల్లో ఇవాళ మీరు చూసింది కొంచెమే. ఇక్కడ చూడాల్సిన, తెలుసుకోవాల్సిన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయనీ ములుగు కలెక్టర్ దివాకర వారికి వివరించారు. రామప్పలో ప్రముఖ కూచిపూడి కళాకారిణి, నృత్య గురువు అలేఖ్య పుంజాల బృందంచేత రాణీ రుద్రమ దేవి ఆహార్యం, పరాక్రమంపై ప్రత్యేక ప్రదర్శన ఆకట్టుకుంది. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు మంత్రి తిలకించారు. ప్రపంచ సుందరిమానులకు మంత్రి బహుమతుల అందజేశారు. నృత్య ప్రదర్శన తిలకించిన మిస్ వరల్డ్ పోటీ దారులు మంత్రముగ్ధులయ్యారు. నృత్య ప్రదర్శనలు సంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన సుందరిమణులు కితాబు ఇచ్చారు. రామప్ప ఆలయ చరిత్ర ప్రాముఖ్యత సుందరిమణులు రాకతో ఇక మరింత విశ్వవ్యాప్తమైంది.



# రాష్ట్రంలో పరిశ్రమల జోరు

ఓర్వకల్లులో పీయూఆర్ ఎనర్జీ రూ.1200 కోట్ల పెట్టుబడితో 1200 మందికి ఉపాధి కల్పించేలా ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపారు. ఈ ప్లాంటు కోసం ఓర్వకల్లులో టైలర్‌మేడ్ ఇన్సెంటివ్ విధా నం అమలుచేస్తూ 115 ఎకరాలుకేటాయించారు. బ్లూజెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ ఇంటర్మీడియట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను స్థాపించేందుకు ప్రతిపాదించింది. ఇందుకోసం రాయితీతో 125.12 ఎకరాల భూమిని కేటాయించాలని నిర?యించారు. ఈ ప్రాజెక్టులో రూ.1,750 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 1750 మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థ ముందుకొచ్చింది. జూపిటర్ రెన్యువబల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల పెట్టుబడితో 2,216 మందికి ఉపాధిని కల్పించేలా 4.8 మెగావాట్ల సోలార్ సెల్, 1.5 మెగావాట్ల మాడ్యూల్స్ తయారీ చేస్తామని ప్రతిపాదించింది. ఏపీఐడీపీ విధానం మేరకు ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు ఆమోదించారు. వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,061 కోట్లతో 10,098 మందికి ఉద్యోగాల కల్పనకు ప్రతిపాదనలు పంపింది. ఈ సంస్థకు తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్-2లో కేటాయించిన 75 ఎకరాలకు సేల్ డీడ్‌కు అవకాశం కల్పిస్తూ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. మెస్సర్స్ బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.9,000 కోట్ల పెట్టుబడితో 3,900 మందికి ఉద్యోగాలు కల్పించే 2000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా లిమిటెడ్ తిరుపతి శ్రీసిటీలో రూ.2,475 కోట్ల పెట్టుబడితో 5,150 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఎయిర్ కండీషనర్స్, కాంపొనెంట్‌లు తయారీ పరిశ్రమను స్థాపించేందుకు ఆమోదం తెలిపారు.

**ఇతర పరిశ్రమలు** నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏలూరు) రూ.150 కోట్లతో 500 మందికి ఉపాధి కల్పిస్తూ రోజుకు ఇరవై టన్నుల ఉత్పత్తితో కంప్రెష్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపారు. తిరుపతిలో బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ రూ.150 కోట్ల పెట్టుబడితో 350 మందికి ఉపాధి కల్పించేందుకు ప్రతిపాదనలు పంపింది. ఈ సంస్థకు తిరుపతి ఎస్వీపురంలో 5-స్టార్ రిసార్ట్స్ నిర్మించేందుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. తిరుపతిలోని సరస్వతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.327 కోట్ల పెట్టుబడితో 570 మందికి ఉద్యోగాలు కల్పించేలా 3 స్టార్, 5 స్టార్ హోటల్ క్లస్టర్‌కు అంగీకారం తెలిపారు.

**కీలక ప్రతిపాదనలకు ఆమోదం** సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.2,920 కోట్లతో 230 మందికి ఉపాధి కల్పించేలా 300 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్‌ను ఎకోరన్‌కు బదలాయించేందుకు ఆమోదం తెలిపారు. కడపలో అంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.3,941 కోట్ల పెట్టుబడితో 260 మందికి ఉద్యోగాలు కల్పించేలా స్థాపించిన 260 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రీడ్ పవర్ ప్రాజెక్టు బదలాయింపునకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. మెస్సర్స్ సెన్సోరెమ్ ఫొటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (క్రియేటివ్ సెన్సార్స్) రూ.1,057 కోట్లతో 622 మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రతిపాదించిన ప్రాజెక్టుకు 2024-29 పాలసీ ప్రకారం టైలర్‌మేడ్ ఇన్సెంటివ్‌లను ఇస్తామంటూ ప్రభుత్వం మంజూరు లేఖ ఇచ్చేందుకు ఎస్ఐపీబీ అంగీకరించింది.

**ప్రోత్సాహకాల పొడిగింపు** మోహన్ స్పిన్‌టెక్స్ ఇండియా లిమిటెడ్ రూ.482 కోట్ల పెట్టుబడితో 3,575 మందికి ఉద్యోగాలను కల్పించింది. ఈ సంస్థకు ప్రోత్సాహకాలను మరో మూడేళ్లు పొడిగిస్తూ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,779 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉద్యోగాలను కల్పించింది. ఈ సంస్థకు ప్రోత్సాహకాల గడువును పెంచేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది.

# 'ఉపాధి'పై నిరంతర నిఘా..

**ఉపాధిహామీ పనుల పర్యవేక్షణ..** ఉపాధిహామీ పనుల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ కమిటీలు చూసుకుంటాయి. ప్రతినెలా ఒకరోజు పంచాయతీ కార్యదర్శితో కలిసి ఉపాధిహామీ కూలీలు, సిబ్బందితో సమావేశం అవుతారు. పనుల నిర్వహణ, ఉపాధి రికార్డులు, పనుల్లో నాణ్యత, సౌకర్యాలు, ఖర్చులు, అంచనా వేసిన పనులపై నివేదికను రూపొందిస్తారు. సోషల్ ఆడిట్ సమయంలో కూడా నివేదికలను పరిగణనలోకి తీసుకుంటారు. ఉపాధిహామీ పనులపై ప్రతీయేటా నిర్వహించే సామాజిక తనిఖీల్లో అక్రమాలు వెలుగులోకి వసున్నా చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే మొక్కుబడిగా సాగే సామాజిక తనిఖీలకు స్వస్తి పలికే విధంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు పనిచేయనున్నాయి.

**జిల్లాలో 1.99 లక్షల మంది ఉపాధి కూలీలు..** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 98,122 జాబ్ కార్డులు ఉండగా, 1,99,674 మంది కూలీలు ఉన్నారు. ఇందులో ఎస్సీ 52,701, ఎస్టీలు 13,385 మంది, ఇతరులు 1,31,588 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 1,01,264 మంది ఉన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనుల్లో మహిళలే ఎక్కువగా పనిచేస్తున్నారు. ఉపాధిహామీ పనిదినాలను ప్రభుత్వం ఇటీవల తగ్గించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలకు 7రూపాయల కూలి పెంచుతూ ప్రస్తుతం ఉన్న రూ.300ను రూ.307కు పెంచింది. ఉపాధిహామీ పనులను మరింత పారదర్శకంగా కొనసాగే విధంగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీల హాజరులో జవాబుదారీతనం పెరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు నామమాత్రంగా పనులు జరగకుండా పర్యవేక్షణ కమిటీల ద్వారా నిఘా కొనసాగుతుంది.

# ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

జారీచేసింది. 2025, మే 31 నాటికి ఒకే స్థానంలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని మార్గదర్శకాల్లో సూచించారు. ఐదేళ్ల సర్వీసు పూర్తికాని వారు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వారి విజ్ఞాపనలను పరిగణనలోకి తీసుకుని, పరిపాలనా సౌలభ్యం మేరకు బదిలీలు చేయవచ్చని తెలిపారు.

**అనారోగ్య బాధితులకు ప్రాధాన్యత..** దృష్టిలోపం ఉన్న ఉద్యోగులు, మానసిక దివ్యాంగ పిల్లలు కలిగిన ఉద్యోగులకు వైద్యవసతి కలిగిన ప్రదేశాలకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులు, 40 శాతంపైగా అంగవైకల్యం కలిగిన ఉద్యోగులకు, దీరకాలిక వ్యాధులైన క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి, కారుణ్య నియామకాల ద్వారా నియమితులైన వితంతు ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. కాగా, దివ్యాంగ ఉద్యోగులు కోరుకుంటే తప్ప వారిని బదిలీ చేయరాదని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. ఈ తరహా ఉద్యోగులను వారు కోరిన చోట ఖాళీలను బట్టి ట్రాన్స్‌ఫర్ చేసేలా వెసులుబాటు కల్పించారు. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ఇద్దరినీ ఒకే చోట ఉంచేందుకు, అలా వీలుకాకపోతే పక్క పక్క ప్రాంతాల్లో సర్దుబాటు చేసేలా చూడాలని సూచించారు. పదోన్నతి పొందినఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని, ఆ పోస్టు ఇతర ప్రాంతాల్లో లేకపోతే అదే స్థానంలో కొనసాగించవచ్చని తెలిపారు. ఐటీడీఏ పరిధిలో లోకల్ కేడర్, జోనల్ కేడర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు రెండేళ్ల సర్వీసు పూర్తిచేసుకుంటే వారు కోరుకున్న చోటకు బదిలీ చేయాలని సూచించారు. ఐటీడీఏ ప్రాంతానికి బదిలీలు కోరుకునే వారు 50 ఏళ్లలోపు వారై ఉండాలని, గతంలో ఐటీడీఏ ప్రాంతంలో పనిచేసిన వారిని ఈ బదిలీలకు పరిగణనలోకి తీసుకోరాదని మార్గదర్శకాల్లో తెలిపారు.

**ఉమ్మడి జిల్లాలు యూనిట్‌గా బదిలీల ప్రక్రియ** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సంబంధిత శాఖలు ఈ బదిలీలు చేపడతాయి. జిల్లా, జోనల్, మల్టీ జోనల్ కేడర్ ఉద్యోగుల బదిలీలను ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా పరిగణించి చేపడతారు. ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు రాకుండా సకాలంలో సంబంధిత శాఖలు బదిలీలు నిర్వహించాలని, అందుకు ఆయా శాఖల విభాగాధిపతులు బాధ్యత వహించాలని మార్గదర్శకాల్లో సూచించారు. గుర్తింపు పొందిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి ఉద్యోగుల బదిలీలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు టర్మ్‌లు కానీ, తొమ్మిదేళ్ల సర్వీసు ఒకే చోట పూర్తి చేసి ఉంటేనే బదిలీ చేయాలని పేర్కొన్నారు. తాలూకా, జిల్లా స్థాయి గుర్తింపు పొందిన ఉద్యోగుల అసోషియేషన్ ఆఫీసు బేరర్స్ జాబితాను జిల్లా కలెక్టర్ ద్వారా ఆయా శాఖల హెచ్‌ఓడీలకు పంపాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితాను సాధారణ పరిపాలనశాఖ ద్వారా ఆయా హెచ్‌ఓడీలకు పంపించాలన్నారు. మార్గదర్శకాలకు విరుద్ధంగా బదిలీలు నిర్వహించరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి బదిలీలపై నిషేధం తిరిగి అమల్లోకి వస్తుందని ఆర్థికశాఖ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# మంత్రి ఫరూక్ 75 వ జన్మదినోత్సవ సేవా కార్యక్రమం





**-దివ్యాంగులకు మందుల పంపిణీ**

**-దివ్యాంగులకు ఐఎంఏ ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ**

**నంద్యాల (ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):**రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ 75వ జన్మదినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, సంఘం కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ సౌజన్యంతో దివ్యాంగులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నంద్యాల ఐఎంఏ, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అతిథులుగా పాల్గొని 20 మంది దివ్యాంగులకు 15వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులను అందజేశారు. ఐఎంఏ నంద్యాల, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్తంగా గత 15 సంవత్సరాలుగా దివ్యాంగులకు అందజేస్తున్న ఉచిత ఓపి హెల్త్ కార్డులను ఫరూక్ జన్మదినోత్సవం సందర్భంగా పదిమంది దివ్యాంగులకు కొత్తగా కార్డులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ రవిక ృష? ,డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ మంత్రివర్యులు ఫరూక్ గత 40 సంవత్సరాలుగా పురపాలక, ఆరోగ్య, విద్యా, చక్కెర శాఖల మంత్రివర్యులుగా,ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ గా నంద్యాల అభివ ృద్ధికి విశేషంగా క ృషి చేశారన్నారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, ప్రభుత్వ కళాశాలకు నూతన భవనాలు, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి పడకల సంఖ్య పెంపు, ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణం, ఎన్టీఆర్ టౌన్ హాల్ వంటి పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేశారని,నంద్యాల అభివ ృద్ధిలో వారి క ృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మంత్రి ఫరూక్ భవిష్యత్తులో మంచి ఆరోగ్యంతో సుదీరకాలం ప్రజాసేవలో కొనసాగాలని నంద్యాల ఐఎంఏ, కళారాధన,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం,లయన్స్ క్లబ్, క్రీడా సంఘాల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య ప్రధాన కార్యదర్శి రామలింగం, జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారత్-పాక్ కలిస్తే బాగుంటుంది: ట్రంప్

**మే 14 పల్లె వెలుగు** వాషింగ్టన్: ఉద్రిక్తతలు తగ్గించుకోవాలంటే కలిసి భోజనం చేయాలని, కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని భారత్, పాకిస్థాన్కు అమెరికా అధ్యక్షుడు మరోమారు సూచించారు. తన వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని, అణు యుద్ధాన్ని నివారించానని చెప్పుకున్న ట్రంప్... భారత్-పాక్ కలిసి భోజనం చేస్తే బాగుంటుందని అన్నారు. సౌదీ పర్యటనలో భాగంగా తనను తాను శాంతి దూతగా ట్రంప్ ప్రచారం చేసుకున్నారు. యూఎస్-సౌదీ ఇన్వెస్ట్మెంట్ ఫోరమ్లో సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి పాల్గొన్నారు. తన మధ్యవర్తిత్వం లక్షలాది ప్రాణాలను కాపాడిందని, భారత్, పాక్ మధ్య శాంతికి దోహదమైందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, మార్కో రూబియో పాత్రను కొనియాడారు. భారత్, పాక్ మధ్య పరిస్థితులు సర్దుకుంటే... ఓ మంచి విందు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ కోసం తన మధ్యవర్తిత్వం బాగా పనిచేసిందని, చర్చల్లో వాణిజ్య అంశాలను ఎక్కువగా వాడానని ట్రంప్ మరోసారి వెల్లడించారు.

'సహచరులారా రండి..ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుందాం.. కొంత వ్యాపారం చేద్దాం' అని భారత్, పాక్క చెప్పినట్లు తెలిపారు. 'అణు క్షిపణుల వాణిజ్యం చేయొద్దు. అందరికీ ఆనందం కలిగేలా చేద్దాం' అని సూచించినట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ అధినేతలు శక్తిమంతులు, తెలివైన నాయకులని, వారి మధ్య అంతా సర్దుకుందని, ఇక శాంతి నెలకొంటుందని ట్రంప్ ఆకాంక్షించారు. ఇదిలావుంటే, భారత్, పాకిస్థాన్కు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) చర్చలు జరిపిన క్రమంలో కుదిరిన ఏకాభిప్రాయంతో కాల్పుల విరమణ జరిగిందని, ఇందులో ఎవరి ప్రమేయం లేదని భారత్ స్పష్టంచేసింది..



## గాజా లో మరోసారి రక్తపాతం: 22 మంది చిన్నారులతో సహా 84 మంది మృతి



**గాజాజి పల్లె వెలుగు ప్రతినిధి** యుద్ధోన్మాద ఇజ్రాయిల్ ఉత్తర, దక్షిణ గాజాలో నివాసాలపై వైమానిక దాడులు జరిపింది. జాబాలియాలో 74 మంది, ఖాన్ యూనిస్లో 10 మంది సహా మొత్తం 84 మంది మ ృతిచెందారు, ఇందులో 22 మంది చిన్నారులు ఉన్నారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు దాడులు కొనసాగాయి. ఒక ఇజ్రాయిల్- అమెరికన్ బందీని హమాస్ విడుదల చేసినప్పటికీ, ఇజ్రాయిల్ దాడులు కొనసాగించింది. హమాస్ మౌలిక సదుపాయాలున్న ప్రాంతాల ప్రజలకు ఖాళీ చేయాలని హెచ్చరించి వెంటనే దాడులు ప్రారంభించింది. ఇజ్రాయిల్ సైన్యం స్పందించేందుకు నిరాకరించింది.

## వక్స్ చట్టంపై మే 21న విచారణ





**(న్యూ ఢిల్లీ ) పల్లె వెలుగు** వక్స్ సవరణ చట్టం 2025పై సుప్రీంకోర్టు మే 21న విచారణ జరపనున్నది. అయితే, వక్స్ చట్టం 1995ను ఈ సందర్భంగా సవాల్ చేయడం అనుమతించబోదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అంశంపై స్టే ఇవ్వబోమని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవై నేత ృత్వంలోని బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్ల తరఫున కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. కేంద్రం తరఫున తుషార్ మెహతా వాదించారు.

## గాలి వానకు చెట్టు కూలి రహదారి లో రాకపోకలు నిలిచిపోయాయి

## అధికారులకు సమాచారం అందడంతో వెంటనే చర్యలు చేపట్టి రాక పోకలు కొనసాగించారు.

**రుద్రవరం ప్రతినిధి మే 15 పల్లె వెలుగు:** బుధవారం రాత్రి వీచిన తీవ్ర గాలి వాన ప్రభావంతో రుద్రవరం మండలంలోని చిన్నకంబలూరు గ్రామ సమీపంలో, సిరివెళ్ల - రుద్రవరం ప్రధాన రహదారిపై ఓ పెద్ద చెట్టు నేలకొరిగింది. ఈ ఘటనతో ఆ మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అధికారులు ఘటన స్థలానికి చేరుకుని చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో రాక పోకలు కొనసాగాయి. అద ృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు అని స్థానికులు తెలిపారు.



## అంబేద్కర్ భవన్ లో వర్షం నీరు తొలగింపు



**అనంతపురం అర్బన్ మే 15 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురంలోని 29వ డివిజన్ అంబేద్కర్ భవన్ రోడ్డు, సాయి నగర్లలో గురువారం ఉదయం భారీ వర్షం కురిసింది. కాలనీకి వర్షం నీరు చేరడంతో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. నీటిని అక్కడి నుంచి తొలగిస్తున్నారు. పలు ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## మైనారిటీ కార్పొరేషన్ క్రింద 72 లోన్లు దరఖాస్తు చేసుకోండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే15 పల్లె వెలుగు** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను మైనారిటీ కార్పొరేషన్ క్రింద 72 లోన్లను కేటాయించారని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కెనరా బ్యాంకు- 13, ఇండియన్ బ్యాంకు %--% 4, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు-3, పంజాబ్ నేషనల్ బ్యాంకు-3, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా-34, యుకో బ్యాంకు -1, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా -14 మొత్తము 72 టార్గెట్ కేటాయింవారని తెలిపారు. 25.05.2025 లోపు ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసిన అభ్యర్థులు 3 సెట్లు అప్లికేషన్లు , డాక్యుమెంట్లను సంబంధిత సచివాలయం నందు చేర్చవలెను. కావున ఆసక్తి గల, అర్హత గల ముస్లింలు, సిక్కులు, బౌధులు, జైన్లు, పార్శిలు మరియు క్రైస్తవ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

## పహల్గామ్ దాడి తర్వాత దేశంలో 184 విద్వేష ఘటనలు:( ఏపీసీఆర్)నివేదిక




**అనంతపురం పల్లె వెలుగు ప్రతినిధి** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశంలో ముస్లింలపై విద్వేష ఘటనలు అత్యంత ప్రమాదకరంగా పెరిగాయని అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఏ.పీ. సీ. ఆర్. )పౌరహక్కుల పరిరక్షణ సంఘం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. 2025 ఏప్రిల్ 22 నుండి మే 8 వరకు గడిచిన కాలంలో భారత్ అంతటా 184 ద్వేష ఘటనలు నమోదయ్యాయని, వాటిలో 106 ఘటనలకు పహల్గామ్ దాడి ప్రేరణగా నిలిచిందని నివేదికలో పేర్కొనడం అత్యంత ఆందోళన కలిగించేలా ఉంది.

## ఆ ఆలయంలో రాత్రిపూట మనుషులు ఉంటే రాళ్ళుగా మారిపోతారట!



**మంత్రాలయం మే15 పల్లె వెలుగు (ప్రతినిధి)** భారత దేశం ఎన్నో వింతలకు నెలవు..ప్రముఖ ఆలయాలలో ఎన్నో అంతు చిక్కని రహస్యాలు కూడా ఉన్నాయి. వీటిలో కొన్నింటిని మానవ మేథస్సు, సైన్స్ కూడా అర్థం చేసుకోలేదు .అంబరాన్ని తాకుతున్న మనిషి కొన్ని దేవాలయాల్లోని రహస్యాలు నేటికీ వెల్లడి కాలేదు. ఈ నేపథ్యంలో ఈ రోజు మనం ఎన్నో రహస్యాలు, వింతలను దాచుకున్న ఆలయం గురించి తెలుసుకుందాం.. ఈ ఆలయం గురించి కథ చాలా షాకింగ్ గా ఉంటుంది. ఈ ఆలయంలో రాత్రిపూట ఎవరూ ఉండరని చెబుతారు. ఈ ఆలయంలో రాత్రిపూట ఎవరైతే బస చేస్తారో వారు శిలారూపంగా మారతారని ప్రజల నమ్మకం. అయితే.. ప్రజల నమ్మకం నిజామా కదా.. ఆలయం వెనుక ఉన్న నిజం ఏమిటి.. ఆలయం వెనుక ఉన్న మిస్టరీ నేటికీ ఛేదించబడలేదు. మరి మనిషిని రాయిగా మార్చే ఆలయం గురించి ఆసక్తికర విషయాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం రాజస్థాన్లోని బార్మర్ జిల్లాలో ఉన్న ఈ ఆలయాన్ని కిరాడు ఆలయంగా ప్రజలు పిలుస్తారు. ఈ ఆలయ నిర్మాణం దక్షిణ భారత శైలిని పోలి ఉంటుంది. అందమైన శిల్పాలు ఆకట్టుకునే నిర్మాణంతో ఉన్న ఈ ఆలయాన్ని రాజస్థాన్ ఖజురహో అని కూడా పిలుస్తారు. ఒక నివేదిక ప్రకారం, క్రీ.పూ.1161లో ఈ ప్రదేశం పేరు కిరాత్ కూప్. ఇది ఐదు దేవాలయాలసమూహం. ఇప్పుడు ఇక్కడ చాలా దేవాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. శివాలయం, విషు? దేవాలయం పరిస్థితి బాగానే ఉంది. ఈ ఆలయాన్ని ఎవరు నిర్మించారనే దానిపై పూర్తి వివరాలు అయితే తెలియాల్సి ఉంది.ఎనిమిది వందల క్రితం ఒక మహర్షి తన శిష్యులతో కలిసి దేశ సంచారంలో భాగంగా ఈ ఆలయానికి చేరుకున్నాడని చెబుతారు. ఒకరోజు ఆయన శిష్యులను గుడిలో విడిచిపెట్టి తీర్థ సందర్శనార్థం వెళ్ళాడు. ఈ క్రమంలో ఒక శిష్యుడి ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. సన్యాసి ఇతర శిష్యులు గ్రామస్తుల నుండి సహాయం కోరారు.. అయితే ఎవరూ వారికి సహాయం చేయలేదు. కాగా, శిష్యులకు ఒక మహిళ సహాయం చేసిందని కూడా చెబుతారు. ఈవిషయం తెలుసుకున్న సన్యాసికి కోపం వచ్చి, సాయంత్రం తర్వాత ప్రజలంతా రాళ్లుగా మారతారని గ్రామస్తులను శపించాడు. అంతేకాదు తన శిష్యులకు సహాయం చేసిన స్త్రీని సాయంత్రానికి ముందే ఊరు విడిచిపెట్టి వెళ్లిపొమ్మని.. వెనుతిరిగి చూడవద్దని చెప్పాడు. కానీ ఆమె ఆ ఆజ్ఞ పాటించలేదు. దీంతో ఆమె కూడా చివరికి రాయి అయ్యిందట..చీకటి పడితే యవర్క్!మాత్రం అక్కడ ఒక్క పురుగు కూడా ఉండరు.. ఇప్పటికీ ఈ వింత గురించి కథ కథలుగా చెప్పుకుంటారు. సైన్స్ కు ఇది పెద్ద సవాల్ గా మారింది..

## పుట్టపర్తిలో నిరసన తెలియజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు



**పుట్టపర్తి ఉమ్మడి అనంతపురం జిల్లా మే 15 పల్లె వెలుగు ప్రతినిధి** కూటమి ప్రభుత్వం తీసుకొ చ్చిన 9 రకాల పాఠశాల విధానానికి ఏపీటీఎఫ్ వ్యతిరేకమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్కు మార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు తెలి పారు. శనివారం పుట్టపర్తి.ఆర్డీఓ కార్యా లయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. 9 రకాల పాఠశాల విధా నాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లోనూ 1 నుంచి 5 వ తరగతి వరకు కొనసాగించాలన్నారు. జీఓ 117ను రద్దు చేస్తామని చెప్పి ఇంత వరకూ రద్దు చేయకుండా రకరకాల సమీక్షలు చేస్తూ విద్యాశాఖతో ఆడుకుంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోమీటర్ల దూరం లోనే ఉన్నత పాఠశాలను కొనసాగించా లన్నారు. తెలుగు మాధ్యమాన్ని కొనసాగిం చాలన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా ఇంత వరకూ పీఆర్సీ కమిటీని నియమించలేదన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మాధవ, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాలు, సబ్ కమిటీ మెంబర్లు నారా యణ, నాగరాజు, సుధాకరరెడ్డి, రఫీ. మండల ప్రధాన కార్యదర్శులు సాయినిన వెంకటనాయుడు, హరిప్రసాద్, వెంకటరమా ణనాయక్, ఈశ్వరప్ప, సేవేనాయక్, చంద్ర మౌళి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సోఫియాపై కామెంట్స్.. బీజేపీ మంత్రిపై (యస్. సీ.) ఆగ్రహం




**అనంతపురం జిల్లా మే 14 పల్లె వెలుగు** కల్నల్ సోఫియా ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంపీ మంత్రి విజయ్ షా(బీజేపీ)పై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారని మండిపడింది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని, ఇలాంటి అంశాల్లో సున్నితంగా వ్యవహరించాలని మొట్టికాయలు వేసింది. ఈ సందర్భంగా పోలీసులకూ చురకలంటించింది. మంత్రిని కాపాడాలని చూస్తున్నారా?

**సోఫియాకు పదిసార్లు క్షమాపణ: బీజేపీ మంత్రి విజయ్ షా** భారత సైనికాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారడంతో, మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా క్షమాపణ చెప్పారు. సోఫియా తన చెల్లిలా అని, అవసరమైతే పదిసార్లు క్షమాపణ చెబుతానన్నారు. దేశం కోసం ఆమె చేస్తున్న సేవలకు సెల్యూట్ చేస్తానని తెలిపారు.

# గత వైసిపి ప్రభుత్వం ప్రజల కోసం ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదు



## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

ఏలూరు, చీఫ్ బ్యూరో మే - 15. పల్లె వెలుగు అభివృద్ధి, సంక్షేమ నిధులను దారి మళ్ళించేసిన గత వైసిపి ప్రభుత్వం ప్రజల కోసం ప్రత్యేకంగా చేసిందేమీ లేదని రాష్ట్ర సమాచార, గ ృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధి మండిపడ్డారు. ఏలూరు జ్యూట్‌మిల్ జంక్షన్ సమీపంలో మున్సిపల్ డిపాజిట్ ఇఎస్‌సిసిఎల్ ఫండ్స్ 5కోట్ల రూపాయల నిధులతో క ృష? - ఏలూరు కాలువపై నూతనంగా నిర్మించనున్న నాలుగు వరుసల వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర సమచార, గ ృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తొలుత శంకుస్థాపనా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికి, ఎమ్మెల్యే బడేటి చంటికి తొలుత ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందరరేగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టేందుకు ఏలూరు ఎంపి పుట్టా, ఎమ్మెల్యే బడేటి చంటిలు చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన దుష్పరిపాలనలో ఏలూరు ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. వైసిపి పాలకులు, ప్రజాప్రతినిధులు ఏలూరు స్మార్ట్ సిటి నిధులను సైతం దారి మళ్ళించి బ్రిడ్జి నిర్మాణాన్ని ఆలస్యం చేసేందుకు కారణమయ్యారని మండిపడ్డారు. తమకు నచ్చిందే ప్రజలకు నచ్చాలనే అహంకార పూరిత ఆలోచనతో గత వైసిపి ప్రభుత్వం పనిచేస్తే,,, ప్రజల మన్ననలు పొందే విధంగా కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వ ఆలోచనా విధానానికి అందరూ పూర్తిస్థాయిలో సహకారం అందించాలన్నారు. అలాగే ఏలూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద తలెత్తిన సమస్య విషయంలో కూడా ఎమ్మెల్యే చంటి సమయసూర్తితో స్పందించారని మంత్రి కొలుసు ఈ సందరరేగా ప్రత్యేకంగా అభినందించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ 5కోట్ల రూపాయలతో చేపట్టనున్న బ్రిడ్జ్ నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వ పాలకులు కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టేశారని మండిపడ్డారు. అందరి సహకారంతో తిరిగి బ్రిడ్జి నిర్మాణానికి తాను చర్యలు తీసుకున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమ విషయంలో జెడ్ స్పీడ్‌తో ముందుకెళ్తోందన్న ఆయన,,, వ్యత్యాసాలకు పోకుండా కూటమి నాయకులంతా అభివ ృద్ధిలో భాగస్వాములవ్వడం శుభపరిణామమని చెప్పారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగర అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే బడేటి చంటి చూపుతోన్న చొరవ ప్రశంసనీయమన్నారు. గతంలో కొన్ని కారణాల వలన వాయిదా పడిన నాలుగు వరుసల బ్రిడ్జి నిర్మాణం,,, కూటమి ప్రభుత్వ పాలకుల చర్యలతో కార్యరూపం దాల్చనుందని సంతోషం వ్యక్తం చేశారు. ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ - 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆలోచనల్ని బలంగా ముందుకు తీసుకెళ్తోన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుత అధికారులు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మ్యాప్‌ను ఎమ్మెల్యే చంటికి వివరించారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవనీ, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటి సభ్యులు లంకపల్లి మాణిక్యాలరావు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, ఎఎంసి మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్, ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, వందనాల శ్రీనివాస్, ఆర్నేపల్లి తిరుపతి, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, దాకారపు రాజేశ్వరరావు, గూడవల్లి వాసు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## పిజిఆర్ యస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీపై స్పందించి 40వ డివిజన్ పూరి గుడిసెలో నివాసం ఉంటున్న పెదపూడి లీలమ్మను పరామర్శించిన జిల్లా కలెక్టరు.

**సియస్ ఆర్ నిధులు మంజూరు చేస్తా ,30 రోజుల్లో ఇల్లు నిర్మించి అందించాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు ఆదేశాలు.**

**అంత్యోదయ అన్న యోజన ( ఐప వై) 30 కేజీలు బియ్యం కార్డు మంజూరుకు హామీ. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు, చీఫ్ బ్యూరో మే 15: పల్లె వెలుగు పిజిఆర్ యస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీపై స్పందించి ఇల్లు నిర్మాణానికి, 30 కేజీలు బియ్యం కార్డు మంజూరు చేస్తానని పెదపూడి లీలమ్మకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి భరోసా నిచ్చారు. పిజిఆర్ యస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీపై స్పందించి గురువారం 40వ డివిజన్ ఏటుగట్టు,ఏడవ నెంబరులో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న పెదపూడి లీలమ్మను కలిసి ఆమె ఇబ్బందులను,ఆరోగ్య వివరాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థకు వచ్చిన పూరి గుడిసె స్థానంలో నెల రోజుల్లో ఇల్లు నిర్మించి ఇస్తామని, అంత్యోదయ అన్నయోజన 30 కేజీలు బియ్యం కార్డు మంజూరుకు జిల్లా కలెక్టరు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈమెకు తోడుగా ఉంటున్న పెద్ద కుమార్తెకు టిడ్కో ఇల్లు మంజూరు అయిందని ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని ఇల్లు పూర్తి చేసి ఆమెకు స్వాధీనం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిజిఆర్ యస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీపై స్పందించి 40 డివిజన్ లో పెదపూడి లీలమ్మ ను ఈ రోజు స్వయంగా నివాసం ఉంటున్న పూరి గుడిసెకు వెళ్ళి కలవడం జరిగిందని తెలిపారు. ఆమె వ ృద్ధాప్య పరిస్థితిని చూసి మానవతా ద ృక్పథంతో సియస్ఆర్ నిధుల ద్వారా పూరి గుడిసె స్థానంలో 30 రోజుల్లో ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. 30 కేజీలు బియ్యం కార్డు మంజూరుకు క ృషి చేస్తామని వారికి ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా ఆదుకుంటామని కలెక్టరు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్,జిల్లా గ ృహనిర్మాణ శాఖ పిడి జి.సత్యనారాయణ, నగర పాలక సహాయ కమీషనరు జి.చంద్రయ్య, తహశీల్దారు బి.వి.శేషగిరి,వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..



పల్లె వెలుగు వెలుగోడు: మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన స్వగ ృహంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొంది. ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 35 దరఖాస్తు చేసుకున్నారన్నారు. 35 మంది బాధితులకు మంజూరైన 1623711/- రూ. (పదహారు లక్షల యిరవై మూడు వేల ఏడు వందల పదకొండు రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈసందరరేగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా క ృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి క ృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వము రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**కార్యకర్త రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొలుసు పార్థసారధి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త సంక్షేమానికి ,ఆర్థికాభివృద్ధికి అండ దండగా కూటమి ప్రభుత్సం నిలబడుతుంది మంత్రి కొలుసు పార్థసారధి**



నూజివీడు: చీఫ్ బ్యూరో మే:15 పల్లె వెలుగు నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో హటాత్మరణం చెందిన పి,రామక ృష్ణ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించిన రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, కుటుంబ సభ్యులను పేరు పేరున పరామర్శించిన మంత్రి పార్టీ నుండి సహాయ,సహకారం అందిస్తానని భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారధి,కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి అన్నారు, కుటుంబ సభ్యులు పార్టీ కి మంత్రికి తమ క ృతజ్ఞతను తెలియజేసారు, గత 20 సంవత్సరాల నుండి ఇరు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసారని, గొప్ప క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసారని మంత్రి అన్నారు, రామక ృష? కుటుంభం తెలుగుదేశం పార్టీలో తన వంతు సేవ చేసారని అలాంటి కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని మంత్రి అన్నారు, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమం,ఆర్థిక అభివ ృద్ధికి,పలు వ్యక్తిగత పథకాలు అందేలా నా వంతు సహయ,

సహకారాలు అందిస్తానాని,మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు మంత్రికి తమ హర్షాన్ని క ృతజ్ఞతను తెలియజేసారు ,ఒక సామాన్య కార్యకర్త ఇంటికి వచ్చి పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడంతో వారి బంధు మిత్రులు తమ యొక్క హర్షాన్ని క ృతజ్ఞతను తెలియజేస్తున్నారు, ఇలాంటి ప్రజా ప్రతినిధిని కలిగి ఉండడం నూజివీడు నియోజకవర్గ ప్రజలు చేసుకొన్న అద ృష్టం అని తమ అభిప్రాయాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు ,తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్వహణ బాగుంది.

**16వ ఆర్థిక కమిషన్ మెంబర్ సౌమ్య కంటి ఘోష్**



తిరుపతి, చీఫ్ బ్యూరో మే 15 : పల్లె వెలుగు తూకివాకంలో తిరుపతి తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్వహణ బాగుందని 16వ ఆర్థిక కమిషన్ సభ్యులు సౌమ్య కాంతి ఘోష్ అన్నారు. గురువారం ఉదయం తూకివాకంలో తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) ను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి 16వ ఆర్థిక కమిషన్ సభ్యులు సౌమ్యకాంతి ఘోష్, సెక్రటరీ గౌతమ్ అల్లాడ లు పరిశీలించారు. ఈ ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేశన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల నిర్వహణ గురించి తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య పలు అంశాలు వివరించారు.

ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా నగరంలో ఏర్పడిన అన్ని రకాల చెత్తను, మురుగునీటిని నిర్వహణ చేసి సంపద స ృష్టించే విధానం గురించి వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హెటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పతి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పత్తి అయిన ఇసుక గుల్ల తో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





## అనంతపురం జిల్లాకు రూ.22వేల కోట్ల ప్రాజెక్టు!



అనంతపురం జిల్లా మే 15 పల్లె వెలుగు ప్రతినిధి జిల్లాలో రూ.22వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు కానుంది. గుత్తి మండలం బేతపల్లిలో ఈ ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ రేపు శంకుస్థాపన చేయనున్నారు. ఇక్కడ మొత్తంగా 1,800 మెగావాట్ల సౌర, 2,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్లను వివిధ దశల్లో రెన్యూ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు ఎకరాకు ఏడాదికి రూ.31 వేల లీజు ఇవ్వనున్నారు.

## జనరల్ నాలెడ్జ్ పై అవగాహన



మర్రిపాడు మే 15 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు ద ృష్టిలో పెట్టుకొని గత నెల 28 తేదీ నుండి రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో వేసవిజ్ఞాన తరగతులు నిర్వహించడం విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కి నిదర్శనమని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు శిక్షణా తరగతుల 18వ రోజు అయిన గురువారం నాడు మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో హాజరైన విద్యార్థులకు తెలుగు ఆంగ్ల జంబ్లింగ్ పదాలు, మిస్సింగ్ లెటర్స్ రూపంలో ప్రపంచ దేశాల పేర్లు రాసే విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం బాల బాలికలకు మ్యూజికల్ చైర్స్, సినిమా పాటల డాన్సులు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో గ్రామస్తులు, గంగినేని వెంకటేశ్వర్లు, ఆరికట్ల అనిల్, చంద్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



కర్నూలు పల్లె వెలుగు. ఈ నెల 17 కర్నూలు నగరానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను గురువారం జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. రైతు బజార్ పరిసరాల ప్రాంతాలు, సభ మైదాన ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# పర్యాటకులకు మధురానుభూతిని కల్పించేలా కొండపల్లి బొమ్మల కేంద్ర అభివృద్ధి...

## కొండపల్లి ఖిల్లా బొమ్మల కేంద్రాలను పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దుదాం... కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 15 పల్లె వెలుగు.** పర్యాటకులకు మధురానుభూతిని కల్పించేలా కొండపల్లి ఖిల్లా, కొండపల్లి బొమ్మల తయారి కేంద్రాలను అభివృద్ధి చేయడంతో పాటు ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులకు తెలిపారు. కొండపల్లి బొమ్మల తయారీ కాలనీ వద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు, కొండపల్లి ఖిల్లా అభివృద్ధి పై గురువారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పర్యాటకుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మక కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయన్నారు.



కొండపల్లిలో సుమారు 400 సంవత్సరాలకు పైగా రాజస్థాన్‌కు చెందిన హస్త కళాకారులు అత్యంత కళానైపుణ్యంతో తయారు చేసిన బొమ్మలకు జాతీయ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. కొండపల్లి పరిసర ప్రాంతాలలో లభ్యమయ్యే తెల్ల పొణికి చెక్కతో రూపొందించే కొండపల్లి బొమ్మలకు మరింత ప్రాచుర్యం కల్పించి కళాకారులను ప్రోత్సహించడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మల విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క గురించి అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మల గురించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదగపడుతుందన్నారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు ఉన్న మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. కొండపల్లి వద్ద పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా తగ్గిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్‌టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, ఏపి టూరిజం దవలప్‌మెంట్ కార్పోరేషన్ డిఇ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించిన ఎంపీడీవో



**దొర్నిపాడుమే 15 పల్లె వెలుగు.** దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల ,రామచంద్రపురం గ్రామాలలో గల మినరల్ వాటర్ ప్లాంట్లను గురువారం ఎంపీడీవో సావిత్రి ,ఈ,వో,పీ,ఆర్డి నాగ అనసూయలు పరిశీలించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్లాంట్ల నిర్వాహకులు ప్రజలకు స్వఛమైన శుద్ధ జలాన్ని అందజేయాలని వారికి సూచించారు, అనంతరం రామచంద్రాపురంలో గ్రామంలో గల డ్రైనేజీ లో నుండి వెళ్లే మురికి నీరు విషయంపై గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చారన్నారు, మురికి నీరు ఇండల్లోకి వెళ్లకుండా పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు , జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారుల ఆదేశాల మేరకుప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు అందరూ గ్రామస్తులతో కలిసి విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ఏ,ఈ సుప్రియ పంచాయతీ కార్యదర్శులు మహేష్, నాగార్జున పాల్గొన్నారు

# విస్సాకోడేరులో రు 10.50 కోట్ల తో చేపట్టనున్న ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన చేసిన: శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణం రాజు




**పాలకోడేరు చీఫ్ బ్యూరో మే 15 పల్లె వెలుగు.** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా నూతన ఇండస్ట్రియల్ పార్క్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు అన్నారు. గురువారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో రూ.10.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫ్లాటెడ్ కాంప్లెక్స్ (ఇండస్ట్రియల్ పార్క్) నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష?ంరాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీచైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఉపసభాపతి రఘురామ కృష?ంరాజు మాట్లాడుతూ ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణాలకు మంచి ఆలోచన చేసిందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. నాలుగు నెలల్లో కాంప్లెక్స్ నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, ప్రజలు ఇక్కడికి ప్రజలు రాకపోకలకు అనువుగా రోడ్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందరరేగా తెలిపారు. రానున్న ఒకటి, రెండు సంవత్సరాల్లో ఈ ప్రాంతానికి సమీపంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఈ లోపుగా వాహనాల రాకపోకలు సులువుగా సాగించేందుకు రోడ్డున సాధ్యమైనంత మేర అభివృద్ధి చేయాలన్నారు. వర్షాలు, తుఫాన్లుకు ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుందని, నిర్మాణ సామాగ్రిని తరలించేందుకు కూడా ఇబ్బంది ఉంటుందని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఫ్లాటెడ్ కాంప్లెక్స్ నిర్మాణం ఉద్దేశాన్ని, ప్రయోజనాలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని, తద్వారా పారిశ్రామికవేత్తలు వివిధ రకాల ఇండస్ట్రీస్ ను నేలకల్పేందుకు ముందుకు వస్తారన్నారు. మెగా కంపెనీ ఒక వెల్డింగ్ వర్క్ తో తొలుత ప్రారంభమై ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉందో అందరికీ తెలిసిందే అన్నారు. ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు పరిశ్రమల శాఖ కూడా ప్రోత్సాహాన్ని అందించాలని ఈ సందరరేగా తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఫ్లాటెడ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఇప్పటికే రూ.9.50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఫ్లాటెడ్ కాంప్లెక్స్ ఏర్పాటు చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాంప్లెక్స్ నందు పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటే టాక్స్ లాభంతోపాటు, అనుమతులు కూడా త్వరగా పొందవచ్చని తెలిపారు. కాంప్లెక్స్ ను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నియోజకవర్గాన్ని ఒకటి చొప్పున ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే 11 నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, 39 నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మన జిల్లాలో తొలివిడతగా నరసాపురం, ఉండి నియోజకవర్గాలను ఎంపిక చేసి ఫ్లాటెడ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. విస్సకోడేరులో 25 వేల ఎస్ఎఫ్టి విస్తీర?ంలో రూ.10.50 కోట్ల అంచనా వ్యయంతో ఫ్లాటెడ్ కాంప్లెక్స్ నిర్మాణం, రోడ్లు, డ్రైన్లు అన్ని వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. టెండర్స్ ని పిలవడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభించి నాలుగు నెలల్లో పూర్తి చేసుకునేందుకు లక్ష్యంగా పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసీ జిల్లా మేనేజర్ బాబ్జి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, తహసిల్దార్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ నివారణ సాధ్యం...



## మురుగు నీటి నిల్వలను ఆరికట్టి దోమలను నివారిద్దాం... ప్రజల భాగస్వామంతోనే డెంగ్యూ నివారణ సాధ్యం...

### జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ.

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 15 పల్లె వెలుగు.** దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామని అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈనెల 16 తేదీ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందరరేగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నగర పాలక సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి జూమ్ కానాఠేన్స్ నిర్వహించి అనంతరం అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కానాఠేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామన్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విసృత ప్రచారం కల్పించాలన్నారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా సంక్రమిస్తుందని దోమలు వ్యాప్తిచెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చ్కెతన్యవంతులను చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలేరీయా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయన్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణంగా ఆనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్సోనియా, ఆర్మిజరిస్ దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చుకొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటాయన్నారు. ప్రజలు ఉదయం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచుకోవడం ద్వారా దోమలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలనన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో, ఆరుబయట నీటి నిల్వలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధిక జ్వరం, తలనొప్పి. కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పి, చర్మంపై గుండ్రటి మచ్చలు వంటి లక్షణాలు ఉన్న వారికి వెంటనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను ప్రైవేట్ ఆసుపత్రులలో కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల ప్రత్యేక ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కాలువలు కొండల కారణం వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని నగర పాలక సంస్థ, జలవనరుల శాఖ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు కాలువులను శుభ్రపరచి మురుగు నీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను ప్రతి సచివాయాలనికి అనుసంధానించాలని అన్నారు. అధికారులు ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు బాగస్వామ్యంతో నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్ధి డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్, జూల్కె మాసాలలో వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, ఖాళీడబ్బాలు, ట్కెర్లు, ప్లాస్టిక్ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియ అధికారి వి. మోతిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# రైతులకు కౌలు కార్డుల ద్వారా అనేక లాభాలు



**పల్లె వెలుగు. గడివేముల** గడివేముల మండలంలోని వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా నిర్వహించు సి సి ఆర్ సి సదస్సులు ఈ రోజు కరి మద్దెల గ్రామంలో విధి విధానాలను రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కౌలు కార్డు 11 నెలల కాల వ్యవధి ఉంటుంది. భూ యజమానికి భూమి పైన పూర్తి హక్కు, కౌలుదారునికి / సాగుదారునికి పంటపైన పూర్తిహక్కు ఉంటుంది మరియు కౌలుదారుడు బ్యాంకు రుణము పొందుటకు కూడా అర్హుడు అవుతాడు.

**కౌలు కార్డు పొందుట వలన కలుగు లాభాలు**

1) కనీస మద్దతు ధర పై ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు
2) పంటల బీమా వర్తించుటకు 3) పంట నష్టపరిహారం పొందుటకు
4) సబ్సిడీలో విత్తనాలు పొందుటకు
5) బ్యాంకులో రుణ సదుపాయం పొందుటకు
6) యాంత్రికరణలో భాగంగా యంత్రాలు కొనుగోలు చేయుటకు
7) ఆర్ ఎస్ కే ద్వారా ఎరువులను పొందుటకు అర్హత కలిగినటు వంటి ప్రతి రైతు వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సిబ్బందితో సంప్రదించి యజమాని మరియు కౌలుదారుడు వచ్చి భూ యజమాని యొక్క వన్ బి ,ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు మరియు కౌలు దారుని యొక్క ఆధార్ కార్డు , ఫోన్ నెంబర్ ఇరువురి ఫోటోలు తీసుకొచ్చి అప్లికేషన్ పత్రము పూరించి వారి సమక్షంలో ఫోటో దిగి విఆర్ఓ లాగిన్ లో అర్హులైన రైతులు లబ్ధి పొందవలసిందిగా తెలియజేయడమైనది.

# పిడుగు పాటుకురెండు గడ్డి వాములు దగ్ధం 3లక్షల ఆస్థి నష్టం దిక్కు తోచని స్థితి లో రైతన్నలు



**దొర్నిపాడు మే 15 పల్లె వెలుగు.** నంద్యాల జిల్లా దొర్నిపాడుమండల పరిధిలో ని క్రిష్టి పాడు గ్రామానికి చెందిన మద్ది నాగరాజు, మద్ది సుబ్బారావు లకు చెందిన 3లక్షలు విలువ చేసే రెండు గడ్డివాములు బుధవారం సంబంధించిన పిడుగుపాటుకుదగ్ధం అయ్యాయి. ఈ సందరరేగా వారు మాట్లాడుతూక్రిష్టి పాడు గ్రామం లో బాధితులునాగరాజు, సుబ్బారావు లు ఇద్దరుకలిసి20పాడి పశులను పెంచు కుంటూ పాల ఉత్పత్తి ద్వారా జీవనము సాగించే వారు గతరాత్రి ప్రకృతి ఆగ్రహానికిపిడుగు పడిరెండు గడ్డి వాములు దగ్ధం అయ్యాయి.రెండు గడ్డి వాములు వేయడానికి పశుగ్రాసం దాదాపు 3లక్షలు రూపాయలు ఖర్చు అయిందని పల్లె వెలుగు న్యూస్ తో వారు వాపోయారు. ఈ సమయం లో పశు గ్రాసం దొరకదనిబాధితులు కన్నీటి పర్యంతమయ్యారు ప్రభుత్వం పాడి రైతులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని వారు కోరారు, టీడీపీ నాయకుడు యమ్ పి టీ,సీ మహబూబ్ బాషా మాట్లాడుతూ పిడుగు పడి రెండు గడ్డి వాములు దగ్ధం అయ్యాయని బాధితులకు తక్షణం ప్రభుత్వం సహాయం చేయాలనీ కోరారు. సంఘటన స్థలాన్ని పశు వైద్య అధికారి పుల్లయ్య సందర్శించారు

# ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల అక్రిడిటేషన్ల రూల్స్ పై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు..

మంత్రులు పార్థసారథి, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్ లతో ఉపసంఘం ఏర్పాటు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

General Administration Department – CABINET – Constitution of Group of Ministers to study the proposed formulation of new comprehensive Andhra Pradesh State Media Accreditation Rules, 2025 – Orders – Issued.

GENERAL ADMINISTRATION (CABINET.I) DEPARTMENT

ORDER:

The Government has decided to constitute a Group of Ministers to study the proposed formulation of new comprehensive Andhra Pradesh State Media Accreditation Rules, 2025.

2. Accordingly, Government hereby constitute a Group of Ministers with the following:

1. Sri Kolusu Parthasarathy, Hon'ble Minister for Housing, I & PR — Member
2. Sri Kandula Durgesh, Hon'ble Minister for Tourism, Culture & Cinematography — Member
3. Sri Payyavula Keshav, Hon'ble Minister for Finance; Planning; CT & Legislative — Member

(P.T.O.)

# కదం తొక్కిన కోకో రైతులు..






**కోకో గింజల ధరలు తగ్గించడంపై కోకో రైతుల ఆగ్రహం..**

**మోండలీజ్ కంపెనీ ఆఫీస్ వద్ద కోకో రైతుల మహా ధర్నా..**

**కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలి..**

**మోండలీజ్ కంపెనీ ప్రతినిధులు కోకో రైతులను అవమానించడం దారుణం..**

**ఒక్కో కంపెనీ ఒక్కొక్క ధర అమలు చేస్తూ రైతులు మోసగించడం అన్యాయం..**

**సంఘటితంగా కోకో రైతులు పోరాడాలి.**

**- రిటైర్డ్ డిజిపి ఎ.బి. వెంకటేశ్వరరావు**

**కోకో రైతులకు అండగా ఉంటాం..**

**- దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్**

**కోకో రైతులకు అంతర్జాతీయ ధర చెల్లించాల్సిందే..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి**

**కంపెనీలు దిగి రాకపోతే కార్యకలాపాలు స్తంభింప చేస్తాం..**

**ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు హెచ్చరిక..**

ఏలూరు (సోమవరప్పాడు)చీఫ్ బ్యూరో్ మే 15: పల్లె వెలుగు కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాల్సిందే అంటూ కోకో రైతులు కదం తొక్కారు. గురువారం ఏలూరు సమీపంలోని సోమవరప్పాడు జాతీయ రహదారి వద్ద మోండలీజ్ కంపెనీ ఆఫీసు మరియు గోడౌన్ వద్ద ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. కోకో గింజల ధరలు తగ్గించడంపై కోకో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కోకో రైతుల మహా ధర్నాకు రిటైర్డ్ డిజిపి ఎ.బి. వెంకటేశ్వరరావు, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోకో గింజలు ఉత్పత్తి చేయాలంటే రైతు ఎంతో కష్టపడాల్సి వస్తుందన్నారు. రైతును గౌరవించాల్సిన పోయి కంపెనీలు రైతులను అవమానించడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరం వరకు అంతర్జాతీయ మార్కెట్ ధర అమలు చేసిన కంపెనీలు ఇప్పుడు ఎందుకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీల ఇష్టారాజ్యంగా మారిపోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు సంఘటితంగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీలకు దీటుగా సహకార వ్యవస్థను అభివృద్ధి చేయాలని, అందుకు రైతులు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ ఫి ఒ)లుగా ఏర్పడాలని సూచించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కంపెనీలు రైతులను మోసగిస్తే, అవమానపరిచితే సహించేది లేదన్నారు. రోజురోజుకి ధరలు ఎందుకు తగ్గిస్తున్నారో, రైతుల నుండి కోకో గింజలు ఎందుకు కొనుగోలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోకో రైతులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కంపెనీ దిగిరాకపోతే కంపెనీ కార్యకలాపాలు స్తంభింప చేయడానికి వెనకాడేది లేదన్నారు. ఆయన కోకో గింజలు కొనుగోలు, ధర సమస్యపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయడుతో ఫోన్లో సంప్రదించగా రెండు మూడు రోజుల్లో కంపెనీలు,రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.మోండలీజ్ కంపెనీ ప్రతినిధులు రైతులను అవమానపరచడంపై చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ విదేశీ కోకో గింజలు దిగుమతులు వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గత రెండున్నర నెలలోగా కోకో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నా కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,ధరలు తగ్గించి రైతులను మోసగించడం తగదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోకో రైతులను ఆదుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్పొరేట్ కంపెనీల మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో కోకో గింజల ధర పెరుగుతున్నా దేశీయంగా ధరలు ఎందుకు తగ్గిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కంపెనీలు డిమాండ్ లేదని అబద్ధాలు చెబుతూ రైతులను మోసగిస్తున్నాయని విమర్శించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కిలోకు రూ.800లకు ధర ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర వర్తింపజేసి వ్యత్యాసపు ధర చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సింహాద్రి గోపాలక ృష?, రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామక ృష?, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, బోళ్ల వెంకట సుబ్బారావు, ఉప్పుగంటి భాస్కరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఉప్పల కాశీ, గుదిబండి వీరారెడ్డి, కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్ తదితరులు మాట్లాడుతూ కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ఒక్కో కంపెనీ ఒక్కో ధర అమలు చేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందన్నారు. పెట్టుబడులు కూడా రాక అప్పుల ఊబిలో కోకో రైతులు కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్ మూడో తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో కిలో కోకో గింజలకు రూ.550 ఇస్తామని చెప్పి ప్రస్తుతం రూ.100 తగ్గించి వేశారని, మిగిలిన కంపెనీలు ట్రేడర్లు మరో రూ.50 తగ్గించారని చెప్పారు. ప్రస్తుతం మోండలీజ్ కంపెనీ కిలో కోకో గింజలకు రూ.450, మిగిలిన ట్రేడర్లు రూ.400 ఇస్తున్న ధర రైతుకు ఏమాత్రం గిట్టుబాటు కాదన్నారు. అంతర్జాతీయ ధర రైతుకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు.

**కంపెనీ ప్రతినిధులతో చర్చలు..** కోకో రైతుల మహా ధర్నా శిబిరం వద్దకు మోండలీజ్ కంపెనీ మేనేజర్ రాజేష్ రామచంద్రన్ వచ్చి రిటైర్డ్ డిజిపి ఎ.బి.వెంకటేశ్వరరావు, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సమక్షంలో చర్చలు జరిపారు. రైతులు వద్దనున్న గింజలు కొనుగోలు చేస్తామని, రైతులకు క్షమాపణ చెబుతున్నామని కానీ ధర పెంచలేమని మేనేజర్ అని చెప్పడంతో చర్చలు అసంత ృప్తిగా, అసంపూర?ంగా జరిగాయి.

**24 గంటల్లో సమాధానం చెప్పకపోతే ఉద్యమం తీవ్రతరం..** కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇచ్చేలా కంపెనీలు తగిన నిర?యం తెలియజేయకపోతే అన్ని కంపెనీల గోడౌన్స్ ముందు రిలే దీక్షలు చేపట్టి కంపెనీల కార్యకలాపాలు స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈనెల 17 నుండి కోకో గింజలు కొనుగోలు కంపెనీల, ట్రేడర్ల గోడౌన్స్ ముందు రిలే దీక్షల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం నాయకులు, కోకో రైతులు ప్రకటించారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కోనేరు సతీష్ బాబు, పి.నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య, మాజీ జెడ్పిటిసి సాగర్, పర్వతనేని బాబ్జి, మాధవరావు, ఏవి రావు, ఎం. సుబ్రహ్మణ్యం, గుర్రం మాధవ రావు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లాతో పాటు పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.

## పదోన్నతి పొందిన ఏ.ఎన్.ఎం కు సన్మానం

### రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) మే 15 : కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ గ్రామ సచివాలయంలోని విధులు నిర్వహిస్తున్న సుమతి ఏ ఎన్ ఎం గ్రేడ్ -3 నుండి ఏ ఎన్ ఎం గ్రేడ్- 2 గా పదోన్నతి పొందినందుకు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనకరాజు, మునిరత్నం, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటా

**-ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ లకు కృతజ్ఞతలు**

**-నంద్యాల జిల్లా రైల్వే సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా.**

**-జోనల్ రైల్వే వినియోగదారుల కన్సలైటివ్ కమిటీ మెంబెర్ నాగేశ్వరరావు**



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ల కుటుంబానికి రుణపడి ఉంటానని, తనకు భారత ప్రభుత్వం రైల్వే సికింద్రాబాద్ జోనల్ వినియోగదారుల కన్సటేటివ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతున్నానని జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబెర్ ఎ. నాగేశ్వరావు అన్నారు.గురువారం నందికొట్కూరులోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటిలో తనకు రైల్వే లో పదవి వచ్చినందుకు విలేకరుల సమావేశం నిర్వహించారు. తనను కలిసి కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులతో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నాకు ఈ పదవి వచ్చిందన్నారు. గతంలో కూడా బైరెడ్డి రాజశేఖరరెడ్డి తనపై నమ్మకంతో జడ్ పి టీ సి చేస్తే బాధ్యతగా, ఆయనకు విధేయుడుగా ఉంటూ పనిచేశానని అన్నారు. బైరెడ్డి కుటుంబం వెంటనే నా ప్రయాణం అన్నారు. నంద్యాల జిల్లా లో రైల్వే శాఖ ద్వారా అభివ ృద్ధికి ఎంపీ బైరెడ్డి శబారమ్మ సలహాలు, సూచనలతో పనిచేస్తాన్నన్నారు. తనకు కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులకు ధన్యవాదములు తెలుపుతున్నానని నాగేశ్వరావు చెప్పారు.

## పి ఈ ఎస్ ఆసుపత్రిలో న్యూరో సర్జన్ విభాగాధిపతిగా నియామకం



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు , మే 15 : కుప్పం పి ఎస్ ఆసుపత్రి లో సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, యోగ న్యూరో సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వినయ్ కుమార్ నియామతమైనట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ... డాక్టర్ వినయ్ కుమార్ బెంగళూరులో ప్రఖ్యాత న్యూరో సైన్స్ ఇన్స్టిట్యూషన్ నీమాన్స్ నందు పూర్వ విద్యార్థి అయినా ఇతను భారత ప్రభుత్వం నుండి సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్నారన్నారు. మెదడు, వెన్నుముక, న్యూరో ఆంకాలజీ, పీడియాట్రిక్ న్యూరో సర్జరీ, ఎండోస్కోపి న్యూరో సర్జరీ, స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ, ఫంక్షనల్ న్యూరో సర్జరీలలో మూడువేలకు పైగా నిర్వహించారని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ ఫెడరేషన్ ఆఫ్ న్యూరో సర్జికల్ సొసైటీస్ గుర్తింపు పొందారని అన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రపంచ సుందరీమణుల పాదాలు కడిగిన తెలంగాణ మహిళలు! బీఆర్ఎస్ మహిళా నేతల ఆగ్రహం



నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ సుందరీమణుల పాదాలను తెలంగాణ మహిళలతో కడిగించి, టవల్‌తో తుడిపించిన ఘటన వివాదాస్పదమైంది. ఈ చర్య తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వారు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత నేత ృత్వంలోని మహిళా నేతల బ ృందం, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదను కలిసి ఈ ఘటనపై తమ ఆవేదనను తెలియజేశారు. అనంతరం గొంగిడి సునీత మాట్లాడుతూ, అతిథులకు పాదాలు కడిగి స్వాగతం పలకడం తెలంగాణ సంప్రదాయంలో భాగం కాదని స్పష్టం చేశారు. ఒకవేళ అలాంటి కార్యక్రమం చేయాలనుకుంటే, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు స్వయంగా చేసి ఉండాల్సిందని, సామాన్య మహిళలతో ఇలాంటి పనులు చేయించడం వారిని అవమానించడమేనని ఆమె అన్నారు. ఈ చర్య మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, వారిని తక్కువ చేసి చూపేలా ఉందని సునీత ఆరోపించారు. కేవలం కాళ్లు కడిగించడమే కాకుండా, అంతకుముందు మిస్ వరల్డ్ పోటీదారులు పాదరక్షలతో బతుకమ్మ ఆడటం ద్వారా తెలంగాణ సంస్క ృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కూడా అవమానించారని అన్నారు. ఇలాంటి చర్యలు తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో మహిళలకు ఎంతో గౌరవప్రదమైన స్థానం ఉందని, వారు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి ఘటనలు మహిళల గౌరవాన్ని కించపరచడమేనని, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు





నంద్యాల ప్రతినిధి. మే 15 పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి నంద్యాల నియోజకవర్గం శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిటికల్ బ్యూరో మెంబర్ నశ్యం మహ్మద్ ఫరూక్ 75 వ జన్మదిన సందర్భముగా అప్పాస జిల్లా ప్రెసిడెంట్ బాల అకాడమీ స్కూల్ కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు అప్పాస స్టేట్ అడిషినల్ జనరల్ సెక్రెటరీ బాల అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ మాధవీలత ప్రత్యేకముగా జన్మదిన శు భాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ రవీంద్రనాద్ జీవన్ జ్యోతి బ్లైండ్ స్కూల్, (పోలూరు) మరియు పరివర్తన లైఫ్ సెంటర్ ఎస్ఆర్బిసి కాలనీ, నంద్యాల నందు ఉన్న చిన్నారులకు రుచికరమైన నాన్ వెజ్ భోజన వసతి ఏర్పాటు చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని, తమ అభినందనలు తెలియజేయడము జరిగినది.





# ప్రజాబహిరంగసభ విజయవంతం చేయండి

### -అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు.



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):సిద్దేశ్వరం అలుగు 9 వ వార్షికోత్సవం సందరరేగా ఈ నెల 31 న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజాబహిరంగసభ విజయవంతంలో భాగంగా గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో గోడపత్రికలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేసారు.

**ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..** 2009 సంవత్సరంలో వచ్చిన వరదల ప్రభావంతో శ్రీశైలం రిజర్వాయర్ దగ్గర భారీ గొయ్యి ఏర్పడంతో శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2009 లో వచ్చిన వరదల తరువాత నేటి వరకు ఉన్న ప్రభుత్వాలు శ్రీశైలం ప్రాజెక్టు భద్రత గురించి పట్టించుకోకపోవడం వలన ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. ఎమ శ్రీశైలం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు స్పందించడం అభినందనీయమే గానీ...ఇప్పటి వరకు తనకు తెలీదని ముఖ్యమంత్రి చెప్పడం రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ఏవిధంగా ఉందో ముఖ్యమంత్రి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఒక్క శ్రీశైలం ప్రాజెక్టే కాదు..రాయలసీమలో తెగిపోయిన అలగనూరు, కొట్టుకుపోయిన అన్నమయ్య, రేపో మాపో తెగే పరిస్థితిలో వున్న గోరుకల్లు రిజర్వాయర్ లపై కూడా ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకుని తక్షణమే స్వీయ పర్యవెరక్షణలో కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థగా మారకముందే రాయలసీమ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రాజెక్టుల కింద డిస్ట్రిబ్యూటీస్, పంట కాలువల నిర్మాణాలు చేపట్టాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, వేదవతి ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలు నిర్వహించిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు నిధుల మంజూరు చేయకుండా అమరావతి, పోలవరంలకే వేలాదికోట్ల రూపాయలు కేటాయిస్తూ రాయలసీమ ప్రాజెక్టులపై వివక్షత చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

%ఝూా% అంటే అమరావతి.. పోలవరమే కాదని ఇది అందరిప్రదేశ్ గా గుర్తెరిగి వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి కూడా నిధులు కేటాయిస్తూ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలు, వివక్షతలపై ఈ నెల 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజాబహిరంగసభలో ప్రభుత్వ తీరును ఎండగడతామని తెలిపారు. క ృషా? జలాల నిర్వహణకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో క ృషా?నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతికి తరలించడం రాయలసీమకు మరణ శాసనం విధిస్తూ, అమరావతిలో ఏర్పాటుకు అడుగులు వేయడం ఏ విధంగా సమంజసమని సూటిగా ప్రశ్నించారు. కేవలం 1500 కోట్ల రూపాయలను కేటాయిస్తే పదిలక్షల ఎకరాలకు నీరంది సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందని ప్రభుత్వానికి పలు రూపాలలో నివేదిస్తే ప్రభుత్వం నుంచి ఏ స్పందనా రాకపోవడం ఇది రాయలసీమ పట్ల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎచరాయలసీమ అభివ ృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల క్షేత్ర స్థాయి స్థితిగతులపై చర్చించడానికి చంద్రబాబునాయుడు గారు చొరవ చూపాలని అందుకు రాయలసీమ రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ కానారేన్స్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మన సాగునీటి హక్కుల కోసం..రాయలసీమ సమగ్రాభివ ృద్ధి కోసం ఈ నెల 31 న సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, న్యాయవాది అసదుల్లా,నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, క ృష?మోహన్ రెడ్డి, పట్నం రాముడు, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, రాఘవేంద్రగౌడ్, నరశింహులు, మహమ్మద్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూలుగా మారడం పై హర్షం



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):అయ్యలూరు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేసినందుకు అయ్యలూరు వాసులు మరీ ముఖ్యంగా పాఠశాల పేరెంట్స్ రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి ఫరూఖ్ కి ధన్యవాదాలు తెలిపారు. పేరెంట్స్ కమిటి అధ్యక్షులు మాలన్ బి అధ్యక్షతన పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన జమాఆతె ఇస్లామీ హింద్ మరియు కార్వానే ఉర్దూ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ పేరెంట్స్ కమిటి తరుపున మాట్లాడుతూ 75 జన్మదిన వసంతోత్సవం నిర్వహించుకుంటున్న ఆ.ప్ర రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరుఖ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ మినిష్టర్ కి ఆయురారోగ్యాలు ప్రసాదించి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించే భాగ్యం కలిగించాలని ప్రార్థించారు. సమద్ మాట్లాడుతూ "షుక్రియా మినిస్టర్ సాబ్" అయ్యలూరు మరియు వైయస్ నగర్ ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూళ్ళను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేసి పేద ముస్లిం పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా ఉన్నత చదువులు చదువుకునెందుకు అవకాశం కలిగించిన మీ సహాయానికీ ధన్యవాదాలు. అయ్యలూరు, పోలూరు వాసులు అపూట తదితర ఉర్దూ సంఘాల ద్వారా పట్టు విడవకుండా క ృషి చేసి హైస్కూల్ సాధించుకున్నారు, అభినందనలు అన్నారు. స్థానిక స్కూల్ హెడ్మాస్టర్ అబ్దుల్ అజీజ్ హైస్కూల్ సాధించడంలో నిరంతరం శ్రమించారు. ఈ సాధనలో సహకరించిన మంత్రికి, విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు కి, జిల్లా విద్యాధికారులకు, ఉర్దూ డెప్యూటి డీఓ హస్మద్దీన్ కి సమద్ ధన్యవాదాలు తెలిపారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు తాను హెడ్మాస్టర్ గా ఉండగా అయ్యలూరు 45 మంది విద్యార్థులతో ప్రాథమిక పాఠశాలగా ఉన్న స్కులు నేడు హైస్కూలుగా మారడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల అప్ గ్రేడ్ కావడంతో తమ శ్రమ ఫలించి నూతనంగా హైస్కూల్ కు ఆరు మంది ఉపాధ్యాయులు, ప్రాథమిక స్థాయిలో ప్రత్యేక మాడల్ స్కుల్ రావటాని గౌరవనీయులు మంత్రి సహకారం, విద్యాధికారుల సహకారం మరువలేనిదిన్నారు. విద్యా కమిటి ఛైర్మన్ మాలన్ బి మాట్లాడుతూ త్వరలో మంత్రిగారికి కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో సిఆర్ఎంటి నవాజ్ బాషా, కలీముల్లాహ్, పేరెంట్స్, ఉపాధ్యాలు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా లో మార్క్ ఫెడ్ ను ప్రశంసించిన ముఖ్యమంత్రి



విజయవాడ. మే 15 . పల్లె వెలుగు ):విజయవాడలో జరిగిన పశుసంవర్ధక శాఖ టెక్ ఏఐ 2.0 కాంక్లేవ్ సదస్సులో నంద్యాల జిల్లా లో ఉన్న మార్క్ ఫెడ్ పశుదాణా కర్మాగారాన్నీ పశు సంవర్ధక శాఖ కి విలువైన భాగస్వామిగా ఎంపిక చేయబడింది. దీనికి గాను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నుండి బి.నాగరాజు , మార్క్ ఫెడ్ పశుదాణా కర్మాగార మేనేజర్ జ్ఞాపికను స్వీకరించడం జరిగింది. రాష్ట్ర స్టాయి లో ఎన్నో సంవత్సరాలుగా నాణ్యమైన పశుదాణా తయారచేస్తూ , పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తుంది. అలాగే ఇతర రాష్ట్రాలకు కూడా పశుదాణాసరఫరా చేస్తు మన్ననలను పొందుతుంది . ఈ గుర్తింపు పట్ల ఏపీ మార్క్ ఫెడ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజ్యాంగ సంక్షోభం రేకెత్తిస్తున్న రాష్ట్రపతి సంప్రదింపు:

### -సుప్రీం కోర్టు అడ్వకేట్ డి. శివ రామి రెడ్డి



న్యూఢిల్లీ,చీఫ్ బ్యూరో మే 15,పల్లె వెలుగు సుప్రీం కోర్టు అన్-రికార్డ్ అడ్వకేట్ (ఏ ఓ ఆర్ ) డి. శివ రామి రెడ్డి, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఆర్టికల్ 143(1) కింద సుప్రీం కోర్టును సంప్రదించిన కీలక సంప్రదింపుపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సంప్రదింపు రాజ్యాంగ సంస్థల మధ్య సమతుల్యతను ప్రశ్నిస్తుందని హెచ్చరించారు. ఈ సంప్రదింపు, తమిళనాడు రాష్ట్రం వర్సెస్ గవర్నర్ ఆఫ్ తమిళనాడు కేసులో జస్టిస్ జె.బి. పర్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల బెంచ్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, ఆర్టికల్ 142 కింద శాసనసభ బిల్లుల అంగీకారానికి సమయ పరిమితులు విధించడం రాష్ట్రపతి, గవర్నర్‌ల విచక్షణ అధికారాలను పరిమితం చేస్తుందా అనే ప్రశ్నను లేవనెత్తింది. శివ రామి రెడ్డి మాట్లాడుతూ, "ఈ తీర్పు ఆర్టికల్ 200, 201లతో సంఘర్షిస్తుంది, రాజ్యాంగ సమతుల్యతను దెబ్బతీసే అవకాశం ఉంది," అని అన్నారు. శివ రామి రెడ్డి, తన న్యాయ నైపుణ్యంతో, ఈ సంప్రదింపు శాసనసభల సార్వభౌమత్వం, రాష్ట్రపతి విచక్షణ మధ్య సమన్వయం అవసరమని వాదిస్తున్నారు. "ఆర్టికల్ 143(1) కింద సలహాలు బంధనాత్మకం కాదు, కానీ ఆర్టికల్ 142 ద్వారా సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సూర్తికి వ్యతిరేకం కావచ్చు," అని ఆయన స్పష్టం చేశారు. సర్కారియా కమిషన్ సిఫార్సులు, మినర్వా మిల్స్ (1980), కేసవనంద భారతి (1973) తీర్పులను ఉదహరిస్తూ, రాజ్యాంగ సంస్థల స్వాతంత్ర్యం కాపాడబడాలని ఆయన పేర్కొన్నారు. ఈ సంప్రదింపు ఫలితం రాజ్యాంగ వ్యవస్థ భవిష్యత్తును నిర్దేశిస్తుంది. "రాష్ట్రపతి, గవర్నర్‌ల విచక్షణ అధికారాలను పరిమితం చేయడం శాసన ప్రక్రియలో సంక్షోభాన్ని రేకెత్తించవచ్చు," అని ఆయన హెచ్చరించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

సి బెలగల్ పల్లె వెలుగు 15 ప్రభుత్వము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను గురువారం సి.బెళగల్ ఎస్సై పట్టుకున్నారు ఎస్సై పరమేష్ నాయక్ తెలిపిన వివరాల మేరకు కొండాపురం గ్రామ విఆర్ఓ తలారి రంగముని ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలానికి సంబంధించిన తుపత్రాల్ల గ్రామానికి చెందిన సూర్య మహేష్ గౌడ్ తండ్రి వెంకన్న గౌడ్ ట్రాక్టర్ నెంబర్ టీజీ 33 టి 4366 ట్రాలీ నంబర్ టీఎస్ 33 టి 4367 నంబర్ గల ట్రాక్టర్ తిమ్మందొడ్డి గ్రామం దగ్గర తుంగభద్రా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని సి బెళగల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు సి బెలగలు ఎస్సై పరమేష్ నాయక్ తెలిపారు



# నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

### -నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు

### -జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):నవోదయం 2.0 ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష?, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలన కోసం ముఖ్యంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా నాటు సారా దుష్ప్రభావాలను వివరిస్తూ, కళాజాతాల కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 గ్రామాలు ఏ కేటగిరీ, 19 గ్రామాలు బి కేటగిరీ, 91 గ్రామాలు సి కేటగిరీలుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిని నిల్వరించడానికి విఎఓ, విఆర్ఓ, సచివాలయ సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేశామని, సంబంధిత వ్యక్తుల సహకారంతో తనిఖీలు నిర్వహించి నాటు సారా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సి కేటగిరీలో ఉన్న 91 గ్రామాల్లో 27 గ్రామాలను, బి కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 6 గ్రామాలను, ఏ కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 2 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దెందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ద్వారా బైండ్ ఓవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,474 లీటర్ల నాటు సారా సీజ్ చేయడంతో పాటు, 45,963 లీటర్ల ఫెర్మెంటెడ్ (పుల్లటి) బెల్లం, 1250 కేజీల బెల్లాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ వారి తరఫున ఇప్పటి వరకు 198 కేసులు, పోలీసు సహకారంతో 47 కేసులను కూడా నమోదు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సారా వ్యసనాల నుండి మాన్పించేందుకు డిఆర్డిఎ, డ్వామా, మెప్మా సిబ్బంది అందరూ ఇంటింటి సర్వే ప్రక్రియను చేపట్టడంతో పాటు వారికి జీవన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విక్రయ దారుల దగ్గర ఉండాల్సిన బెల్లం నిల్వల కంటే అధికంగా ఉంటే అందుకు తగ్గ లైసెన్సులు ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవాలని ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అటవీ ప్రాంతాలలో కూడా నాటు సారా తయారీ నియంత్రణకు ఫారెస్ట్, ఎక్సైజ్ సిబ్బంది సహకారంతో కూడా తనిఖీలు చేయాలన్నారు. నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసినట్లు డిఆర్ఓ తెలిపారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ సారా వంటి నష్టదాయక పదార్థాలపై నిర్దాక్షిణ్యంగా పోరాటం జరగాలని, దీని నిర్మూలనకు ప్రభుత్వ నిష్టతో ప్రారంభించిన "నవోదయ 2.0" కార్యక్రమాన్ని గ్రామా స్థాయికి విస్తరించాలని సూచించారు. మత్తుకు బానిసలైన బాధితుల పునరావాసానికి అవసరమైన మానసిక, వైద్య, మరియు సామాజిక సహాయాలను సమకూర్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, మద్యం నియంత్రణ శాఖ, గ్రామ సచివాలయాలు మరియు స్థానిక స్వయంసేవక సంఘాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు సారా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా బాధితుల గుర్తింపు మరియు కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను అరికట్టాలన్నారు.




# స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ పోస్టులు భర్తీపై పూర్తిస్థాయిలో విచారణ..

### అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. కే. చిట్టి నరసమ్మ.

కర్నూలు పల్లె వెలుగు ....స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ యందు పోస్టుల భర్తీలో అభ్యంతరాల విషయం లో ఎటువంటి అపోహలకు తావు లేదని జనరల్ డ్యూటీ అటెండెంట్ పోస్ట్ విషయంలో పూర్తిస్థాయిలో సర్టిఫికెట్స్ ఒరిజినల్ అని తేలిన తర్వాతనే వారికి వేతనాలు చెల్లిస్తామనే నిబంధన తోనే అపాయింట్ మెంట్ అర్డర్స్ ఇచ్చామని ఫేక్ అని తేలితే వారిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల 3 నోటిఫికేషన్ లు వేరు వేరుగా ఇచ్చామని వేటికవే సెపరేట్ అని తెలిపారు. అదేవిధంగా 33% ఉమెన్ రిజర్వేషన్ ఎస్టీ రోస్టర్ అంశం లో కూడా ఉన్నత అధికారుల నుంచి వచ్చిన నూతన గైడ్ లైన్స్ ప్రకారమే భర్తీ చేశామని కేవలం రెండు పోస్టులు మాత్రమే ఉన్నందున 33% రిజర్వేషన్ అన్నది ఉత్పన్నం కాదని ఇందులో ఎటువంటి నిబంధనల అతిక్రమణ జరగలేదని ఈ అంశంపై పూర్తిస్థాయి నివేదిక జిల్లా కలెక్టర్ కి సమర్పించడం జరుగుతున్నదని తెలిపారు. పోస్టుల భర్తీ విషయంలో పూర్తిస్థాయిలో మెరిట్ కం రోస్టర్ మరియు సర్టిఫికెట్ల ఒరిజినాలిటీ అన్నది పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని ఎటువంటి ప్రలోభాలకు తావులేదని అలాంటిదేదైనా తమ ద ృష్టికి వస్తే సదరు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ తెలిపారు.

# ఇటీవల మరణించిన పెట్రోల్ బంక్ కార్మికుడు రాజు కుటుంబానికి ఆర్థిక సాయం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 15 ఇటీవల కాలంలో ఎంజి పెట్రోల్ బంక్ లో పనిచేస్తూ అనారోగ్య రీత్యా మరణించిన రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎంజి పెట్రోల్ బంక్ యజమాన్యంతో రాజు ఇంటివెళ్లి భార్యకు (మంజుల) కు నాలుగు లక్షల(4,00,000 )రూపాయల చెక్కు ను ఇవ్వడం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) తరపున పెట్రోల్ బంక్ యజమానానికి సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న , మంత్రాలయం తాలూకా కార్యదర్శి భాస్కర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పెట్రోల్ బంక్ కార్మికుడు రాజు మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రాజు మ ృతదేహంతో సిపిఐ ఆధ్వర్యంలో దాదాపు 5 గంటల పాటు పెట్రోల్ బంక్ నందు నిరసన తెలుపడంతో ఎంజి పెట్రోల్ బంక్ యజమాన్యం స్పందించి రాజు కుటుంబాని ఆదుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇవాళ రాజు ఇంటికెళ్లి హామీ నెరవేర్చినందుకు ఎంజి పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ధన్యవాదములు. భవిష్యత్తులో రాజు కుటుంబానికి ఏ సహాయం కావాలన్నా సిపిఐ సంపూర?ంగా అండదండగా ఉంటుందని సందరరేగా వారు తెలిపారు. నాలుగు లక్షల రూపాయల (4 ,00,000) ఇప్పించినందుకు సిపిఐ పార్టీకి రాజు కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజి పెట్రోల్ బంక్ మేనేజర్ ఈరన్న,జయరాం,విశ్వనాథ్, సిపిఐ నాయకులు బజారి, మల్లికార్జున గౌడ్, నరసింహ,ఎక్స్ కౌన్సిలర్ మధుబాబు, పాల్గొన్నారు

# టర్కీతో సంబంధాలు తెంచుకున్న హైదరాబాద్ మౌలానా ఆజాద్ వర్సిటీ

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (%హీూచీఖఖ%) సంచలన నిర?యం తీసుకుంది. టర్కీకి చెందిన యూనస్ ఎమ్రే ఇన్‌స్టిట్యూట్‌తో కుదుర్చుకున్న విద్యాపరమైన అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) తక్షణమే రద్దు చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం అధికారికంగా ప్రకటించింది. భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు టర్కీ మద్దతు ఇస్తోందని, దీనికి నిరసనగానే ఈ కఠిన నిర?యం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయం ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరి 2వ తేదీన మౌలానా ఆజాద్ వర్సిటీ మరియు యూనస్ ఎమ్రే ఇన్‌స్టిట్యూట్ మధ్య ఐదేళ్ల కాల వ్యవధి కోసం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఎంఓయూ కింద, మౌలానా ఆజాద్ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ లాంగ్వేజెస్, లింగ్విస్టిక్స్ %ఱ% ఇండాలజీ విభాగంలో టర్కిష్ భాషలో డిప్లొమా కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సు బోధన నిమిత్తం టర్కీ నుంచి ఒక విజిటింగ్ ప్రొఫెసర్‌ను కూడా నియమించడం జరిగింది. అయితే, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో సదరు విజిటింగ్ ప్రొఫెసర్ ఇప్పటికే తన స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారని విశ్వవిద్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన: ఉప సభాపతి కనుమూరి రఘురామ రామకృష్ణం రాజు





**ఆకివీడుచీఫ్ బ్యూరో మే 15, పల్లె వెలుగు** ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, తాగునీటి వనరులలో చేపల చెరువుల నీళ్లు, కాలవ గట్ల నివాసాల్లోని సెప్టిక్ నీటిని వదిలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు తెలిపారు గురువారం ఆకివీడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష?ంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేలో తొలుత హాస్పటల్ ను ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందరరేలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఖాళీ స్థలం వైపు నుండి కొంతమంది ఆకతాయిలు హాస్పిటల్ అద్దాలను పగలగొడుతున్నారని ఉపసభాపతి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందిస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఖాళీ ప్రదేశంలోకి వచ్చే దారులు అన్నింటిని మూసివేయాలని ఆదేశించారు. అనంతరం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఇటీవల దాతల సహకారంతో సిహెచ్సి నందు ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై వైద్య నిర్వాహణలో లోటుపాట్లను తెలియజేయాలన్నారు. ప్రసూతి వైద్యురాలు, చిన్న పిల్లల వైద్య నిపుణులు హాస్పిటల్ లో లేరని దీని కారణంగా డెలివరీలు చాలా తగ్గాయని ఉపసభా ప్రతి దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ రెండు పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. వారికి అనారోగ్యం వస్తే ఆర్థికంగా చితికి పోతారని, ప్రైవేటు ఆసుపత్రులలో వివిధ పరీక్షల పేరిట వేలాది రూపాయలు, అలాగే డెలివరీ కి తక్కువలో తక్కువ రూ.50 వేలు ఖర్చు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆకివీడు సిహెచ్సిని అన్ని విధాలుగా శాసనసభ్యులు అభివృద్ధి చేయడం జరిగిందని, అదే స్థాయిలో మీరు కూడా వైద్య సేవలు అందించి పేదలను ఆరోగ్యపరంగా ఆదుకుని, మంచి పేరు తేవాలన్నారు. డెలివరీలు పెరగాలని, అలాగే ఓపి కూడా బాగా పెరగాలని అన్నారు. రానున్న వారంలోపుగా ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్య నిపుణులు కాంటాక్ట్ పద్ధతిలో నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో షెడ్ నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన దాత సత్యనారాయణ కు ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు శాలువాకప్పి అభినందించారు. ఆసుపత్రి సందర్శన అనంతరం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష?ంరాజు మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, సిబ్బంది కొరత ఉందని డాక్టర్ బిలాల్ చెప్పడం జరిగిందన్నారు. ప్రసూతి వైద్యులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు నియామకాలకు జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కు లేఖను రాయడం జరిగిందని, ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిలో నియామకం జరపాలని వారు తెలియజేసినట్లు తెలిపారు. రానున్న సోమవారం నుండి ఇద్దరు డాక్టర్లు అందుబాటులోకి వస్తారన్నారు. ఇకనుండి ప్రసూతి కేసులు ఇక్కడే చూడడం జరుగుతుందని, ఓపి కూడా భీమవరం వెళ్లనవసరం లేదని స్పష్టం చేశారు. సిహెచ్సి పరిధిలోని పిహెచ్సి లన్ని ప్రసూతి కేసులను ఆకివీడు సిహెచ్ఐకి మాత్రమే రిఫర్ చేయాలని తెలిపారు. ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రికి ఆనుకుని ఉన్న 1.65 ఎకరాల స్థలంలో వివిధ అభివృద్ధి పనులకు కెనరా బ్యాంకు రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులతో ఓపెన్ ఎయిర్ థియేటర్, వాకింగ్ ట్రాక్, యోగ, మెడిటేషన్ సెంటర్, గ్రీనరీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెదమిరం వి ఎస్ ఎస్ గార్డెన్ దగ్గరలో ఒక ఓపెన్ థియేటర్ ను కూడా నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆకివీడులో, పెదమిరంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ల నిర్మాణాలకు రానున్న జూన్ మొదటి వారంలో శంకుస్థాపనకు ఆలోచన చేయడం జరిగిందని, నాలుగు నెలల్లో పూర్తిచేసే లక్ష్యంతో పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని కాలువల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, దీనికి ప్రజల సహకారం అవసరం అన్నారు. ఎవరైనా ఆక్రమణదారులు ఉంటే ముందుగానే ఖాళీ చేయాలని తెలిపారు. తర్వాత ఏమీ అనుకున్న ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. కాలువ గట్ల ఆక్రమణదారులు కూడా ముందే ఈ విషయాన్ని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నానన్నారు. మంచినీటి సమస్య అనేది ఉండకూడదని, మంచినీటి కాలువల్లో చాపల చెరువులు నీళ్ళు, సెప్టిక్ వాటర్ కలపడం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. చిలుకూరులో ఆక్వా చెరువుల యజమానులు చెరువులన్నింటిని పైప్ లైన్ ద్వారా అనుసంధానం చేసి వేస్ట్ వాటర్ ను డ్రైన్ లోనికి వదలడానికి ముందుకు రావడం అభినందించదగిన విషయం అన్నారు. మిగిలిన చెరువు ల యజమానులందరూ పైప్ లైన్ ల ద్వారా వ్యర్థాలను డ్రైన్ లో కలపాల్సిందేనని, త్రాగు, సాగునీటి వనరుల్లో వదిలితే అటువంటి చెరువులను శాశ్వతంగా మూసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, డాక్టర్ బిలాల్, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.భువన, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, తహసిల్దార్ ఎ.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి.కృష? మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధి మోటుపల్లి వరప్రసాద్, పాల్గొన్నారు. .



## వేద పాఠశాలను సందర్శించిన ఉపసభావతి కనుమూరి రఘురామకృష్ణంరాజు.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**ఆకివీడుచీఫ్ బ్యూరో (ఐ భీమవరం): మే 15, పల్లె వెలుగు** తిరుమల తిరుపతి దేవస్థానంచే నడపబడుచున్న ఐ భీమవరం వేద పాఠశాలను రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష?ంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. తొలుత టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు దంపతులు స్వాగతం పలికి వేద పాఠశాల లోనికి ఆహ్వానించడం జరిగింది. ఇక్కడ సాయిబాబా గుడి, కంచి కామకోటి పీఠం జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి విగ్రహం, వేద పాఠశాలలోని వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి శాలువా కప్పి ఆశీర్వచనాలను అందజేయడం జరిగింది. వేద పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు దంపతులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందరరేలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆకివీడు తహసిల్దార్ ఏ.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్, ఉన్నారు.



## ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 5 వేల మందితో తిరంగా ర్యాలీ...

### ర్యాలీకి ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి హాజరు

### భారత్ మాతాకు జై అంటూ మారుమ్రోగేలా ఏర్పాట్లు...

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 15 పల్లె వెలుగు** పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం పాకిస్థాన్‌పై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయం కావాడాన్ని కీర్తిస్తూ విజయవాడ నగరంలో ఐదు వేల మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 16వ తేదీ శుక్రవారం విజయవాడలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీ నిర్వహణపై గురువారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో టెలికానారేన్స్ నిర్వహించారు. కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర?యం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 16వ తేదీ సాయంత్రం ఐదు వేల మందితో భారత్ మాతాకు జై అంటూ నగరం మారుమ్రోగేలా తిరంగా ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగ ర్యాలీ బయలు దేరి బెంజ్‌సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు 500 మీటర్ల జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. డిజె సౌండ్ సిస్టమ్ ద్వారా జాతీయ సమైఖ్యత సమగ్రతను చాటే విధంగా జాతీయ గీతాలను వినిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీతో పాటు ముఖ్య కూడలి లో తప్పెటగుళ్ళు, గరగర నృత్యాలు, డప్పు వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి జాతీయ జెండాను అందజేసేలా చూడాలన్నారు. ర్యాలీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగునీటి సౌకర్యం, తాత్కాలిక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదుతే పోరాట పటిమ చూపిన భారత త్రివిద దళాల సైన్యాధికారులు, సైనికులను కీర్తిస్తూ నిర్వహించే తిరంగా ర్యాలీ విజయవంతం చేసేందుకు నగర పౌరులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. టెలికానారేన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివో కానూరి చ్కెతన్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా కోవెలకుంట్ల పాండురంగ స్వామి రథోత్సవం

### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లి. మే 15 .పల్లె వెలుగు** :బనగానపల్లి నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. కోవెలకుంట్ల పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిర్వహించారు.అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే పాండురంగ విఠలేశ్వర స్వామి రథోత్సవం వేడుకల్లో మంత్రి పాల్గొన్నారురంగ రంగ వైభవంగా జరిగిన పాండురంగ స్వామి రథోత్సవం కార్యక్రమంలో భక్తులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాలుపంచుకున్నారు.





## నంది పత్రిక ఎఫెక్ట్

### నంది పత్రికలో వచ్చిన వార్తపై సచివాలయం -2 సిబ్బంది కి మెమో జారీ చేసిన ఉన్నత అధికారులు.







**రుద్రవరం ప్రతినిధి మే 15 పల్లె వెలుగు** బుధవారం నాడు నంది పత్రికలో ప్రచురితమైన వార్తపై స్పందించి సిబ్బందికి మెమొలు జారీ చేసినట్లు ఈవో సుబ్బారావు తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం నాడు ఉదయం 11 గంటలు అయిన రుద్రవరం మండల కేంద్రంలో గల సచివాలయం -2 తలుపులు తెరుచుకోలేదు. అప్పటికే రేషన్ కార్డుల విషయమై అర్జిదారులు అక్కడికి చేసుకున్నారు. 11 గంటలు అయిన తలుపులు తెరవక పోవడంతో అసహనానికి గురయ్యారు. దీనిపై అధికారులు స్పందించి సిబ్బందిని వివరణ కోరినట్లు తెలిపారు.

# 16వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు చేయాలి

### జడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి

**కొత్తపల్లి పల్లె వెలుగు** నంద్యాల, కర్నూలు జిల్లాలలోని సీపీ డబ్ల్యూ ఎస్ స్కీములకు 16వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు చేయాలని జెడ్పిటిసి సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి 16వ ఆర్థిక సంఘం నెంబర్ సౌమ్య కాంతి గోష్ ను కోరారు. గురువారం తిరుపతి పట్టణంలోని తాజ్ కృష? హోటల్ నందు నిర్వహించిన లోకల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో జిల్లాపరిషత్ కు గ్రాండ్స్ తక్కువగా ఉన్నందువల్ల సి పి డబ్ల్యూ ఎస్ స్కీము నందు నాణ్యమైన నీరును సప్లై చేయుటకు ఇబ్బందిగా ఉన్నదని సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. రెండు జిల్లాలలో 59 స్కీముల ద్వారా సప్లై చేయలంటే మెయింటెనెన్స్ ఖర్చు చాలా ఎక్కువగా అవుతుందని తెలిపారు. నిధులు ఒక్క భాగం మాత్రమే ఉండడంవల్ల నీటి సరఫరా, మెయింటెనెన్స్ కు ఇబ్బందులు పడాల్సి వస్తుందని సమావేశం దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సొంత రెవిన్యూ ఆదాయం ఉన్నా కూడా ఇంకా రెండు భాగాలు అప్పుగానే మిగిలిపోతుంది కావున ఈ జిల్లా పరిషత్తులకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదాయ వనరులు పెంచుకునేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించు కొనేందుకు సహాయ సహకారాలు 16వఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించాలని కోరుతూ రిప్రజెంటేషన్ ఇవ్వామని చెప్పారు.



## మినీ మహానాడు కార్యక్రమానికి ఆహ్వానం

### ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 15** ఈనెల 20/5/2025 మంగళవారం ఉదయం 10:00 గంటలకు ఎమ్మిగనూరు కుర్నీ కళ్యాణ మండపము నందు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గపు "మినీ మహానాడు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాను. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సారధులు(%ఖూ% ),బూత్ కన్వీనర్లు,బూత్ ఇన్చార్జులు, మాజీ మండల, పట్టణ కమిటీ సభ్యులు, తప్పక హాజరై ఈ "మినీ మహానాడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను.

# బద్వేలు పట్టణం లో సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు

**బద్వేలు పల్లె వెలుగు ప్రతినిధి మే 15** బద్వేలు పట్టణం లోని అబ్బరాతి వీధి సచివాలయం వద్ద రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశాల ప్రకారం బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సమాచార హక్కు చట్టం-2005 గురించి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారితనం పెంచి అవినీతి రహిత పాలనను ప్రజలకు అందించుటకు భారత పార్లమెంట్ లో జూన్ 15,2005 లో ఈ చట్టాన్ని ఆమోదించి అక్టోబర్ 12,2005 నుండి అమలుచేయడమైనది. ఈ చట్టం ద్వార ప్రజలు వారికి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని, బద్వేలు పట్టణ పట్టణ పరిధిలోని 23 సచివాలయాల పరిధిలోని ప్రజలకు ఈ చట్టం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం-2005 రక్షణ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ ఆర్.టి.ఐ చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని,సమాచారం కొరకు ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారుల చుట్టూ తిరుగకుండా ఇంటినుండే ఒక్క దరఖాస్తు ద్వార 30 రోజుల్లో కావలసిన సమాచారం పొందవచ్చని దరఖాస్తు చేయుట,అప్పీలు చేయుట తదితర చట్టం లోని సెక్షన్లను గురించి వివరించి చెప్పి,ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు పెట్టాలని, అతిముఖ్యమైన సెక్షన్ 4(1)%ఎ% లోని 17 అంశాలతో కూడిన సమాచారాన్ని రిజిష్టర్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రింట్ చేయించిన దరఖాస్తు ఫారాలను,



అప్పీలు ఫారాలు హాజరైన ప్రజలకు సచివాలయ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరిస్తాం



## జెడ్పి చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వ సభ్య సమావేశం నీటి సమస్యలు, బోర్ వెల్, పంటల నష్టం, గిట్టుబాటు ధరలు వంటి పలు అంశాలు సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి

**వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, మే 15 :పల్లె వెలుగు** గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తామని జెడ్పి చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పీ.రామసుబ్బా రెడ్డి,ఎమ్మెల్యేలు డా. సుధ, వరదరాజు రెడ్డి,అన్నమయ్య జిల్లా డిఆర్వో మధుసూదన్,జెడ్పి సీఈవో ఓబులమ్మ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత ఉగ్రదాడి లో మరణించిన జవాన్ మురళి నాయక్,ఇటీవల మరణించిన మాజీ జెడ్పీ చైర్మన్ సీఎం బలరామిరెడ్డి లకు నివాళులు అర్పించాలని జడ్పీ చైర్మన్ కోరగా సభ్యులందరూ మౌనం పాటించి నివాళులు తెలిపారు. జెడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ... జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మొదటిసారి అధ్యక్షత వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా పరిషత్ నిధులను అన్ని నియోజకవర్గాల సభ్యులందరికీ సమానంగా ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు.జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి క ృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివ ృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి జిల్లాలో దాదాపు 2.10లక్షల మంది అర్హులైన రైతులను పరిశీలిస్తున్నామని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో రైతులు పైపుల కోసం చెల్లించిన నగదుకు సంబంధించి పాడా రద్దయిన నేపథ్యంలో ఏపీఎంఐపి ద్వారా రైతులకు న్యాయం చేసే విధంగా క ృషి చేస్తామని తెలిపారు.అలాగే జిల్లాలో ప్రకటించిన పది కరువు మండలాలలో రైతులను ఆదుకోవడానికి దెబ్బతిన్న పంటల కింద రూ 16 కోట్ల అంచనా తో ప్రభుత్వానికి నివేదికను అందజేసినట్లు తెలిపారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దడానికి లక్ష ఎకరాలను హార్టికల్చర్ కింద సాగు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో దాదాపు 60 వేల ఎకరాల్లో ఉపాధి హామీ పథకం కింద బహు వార్షిక పద్ధతిలో పండ్ల తోటల పెంపకం,40 వేల ఎకరాల్లో వార్షిక పద్ధతిలో ఉద్యాన సహాయ అభివ ృద్ధి పథకం కింద పూలు, కూరగాయల సాగుకు సుముఖంగా ఉన్న రైతులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఏపీఎంఐపీ ద్వారా రైతులకు ఎన్ని ఎకరాల కైనా 70 నుంచి 90 శాతం సబ్సిడీతో సాగు చేయడానికి అవకాశం ఉందని వీటిపై ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు పేర్లను నమోదు చేసుకుంటే వాటికి సంబంధించి ప్లాంట్ మెటీరియల్ అన్నిటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో మార్కెటింగ్ సంబంధించి ఇతర రాష్ట్రాల మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ రైతులు పంటను అమ్మేటప్పుడు మోసపోకుండా అవగాహన పెంచుతామన్నారు. అలాగే రైతులకు పట్టీలు కూడా అందజేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ కాలంలో వ్యవసాయానికి సంబంధించి నాలుగు ప్రాధాన్యత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా సీడ్ ఉత్పత్తి విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.సజ్జలు, కొర్రలు వంటి మిల్లెట్ పంటలను ఉత్పాదకతను పెంచే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్నదాతలకు యాంత్రీకరణ పరికరాలు అందజేస్తామని తెలిపారు.ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రక ృతి వ్యవసాయానికి వైపు రైతులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి కి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. గ్రామాల్లో బోర్ వేల్ వేసిన వెంటనే పవర్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలో మోడల్ స్కూల్ విధానాన్ని అమలు చేసేందుకు క ృషి చేస్తామని పై విధంగా సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు విపులంగా వివరించారు.అలాగే జిల్లాలో జరుగుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లా అభివ ృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.

అనంతరం అజెండా అంశాల వారీగా వ్యవసాయ శాఖా,హారికల్చర్, ఆర్డబ్ల్యూఎస్,పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఆర్ అండ్ బి, డ్వామా తదితర శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు.లిలి పలువురు ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసీ సభ్యులు లేవనెత్తిన అనేక అంశాల పైన సుదీరంగా సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... పావలా వడ్డీ కింద రైతులు తీసుకున్న క్రాప్ లోన్లను ఇంతవరకు ఏపీజీబీ బ్యాంక్ అధికారులు జమ చేయలేదని వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెటింగ్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. మార్కెటింగ్ అధికారులు ఇతర జిల్లాలో మార్కెట్ రేట్లను గమనిస్తూ రైతులు నష్టపోకుండా మంచి ధరలు వచ్చే విధంగా క ృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ పి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు పూర్తిగా నష్టపోయారని గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే నకిలీ విత్తనాలపై గట్టి చర్యలు చేపట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు సకాలంలో అందేలాగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు సోలార్ సంస్థ వారు రైతుల అనుమతి లేకుండా వారి భూముల్లో దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని రైతులపై కేసులు పెడుతున్నారని వాస్తవాలను వెలికి తీసి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక, పశువుల మేత వంటి అవసరాల కోసం గ్రామాల్లో ఉన్న భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని కోరారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ... విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని క్వాలిఫైడ్ టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నారని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి మంచి



ఫలితాలు రాబట్టాలని కోరారు. జడ్పీ నిధుల్లో కొంత నియోజకవర్గాలకు కేటాయించాలని కోరారు. బద్వేల్ ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో నీటి కొరతను తీర్చాలని కలెక్టర్ ను కోరారు.

వేముల జెడ్పీటీసీ మాట్లాడుతూ...చక్రాయ పేటలో సరైన సాగునీటి వసతులు లేవని మా మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోరారు.గాలీ వాన బీభత్సం వలన చీనీ, మామిడి తోటల రైతులకు పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు. భూములపై లోన్ తీసుకోవడానికి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వన్ బి ఒరిజినల్ డాక్యుమెంట్ ఇస్తే రైతులకు మరింత లోన్ ఎక్కువ లోన్ పొందే సౌకర్యం కలుగుతుందని అన్నారు. కొంతమంది రైతులు పాడా ద్వారా వ్యవసాయం పైపుల కోసం నగదు చెల్లించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి పరిష్కారం చూపాలని కోరారు.గండి క్షేత్రం లో నీటి కొరత ఎక్కువగా ఉందని ట్యాంకు నిర్మించాలని కోరగా జడ్పీ చైర్మన్ వెంటనే రూ 25 లక్షలు ఇస్తామని తెలుపగా కలెక్టర్ మిగతా నగదును తాము చెల్లిస్తామని తెలిపారు. వేంపల్లి జెడ్పీటీసీ మాట్లాడుతూ...మా మండలంలో డికెటి భూములు ఉన్న రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కోరారు. అలాగే అరటి రైతులు బాగా నష్టపోయారని గిట్టు వారు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని ఎక్స్పోర్ట్ చేసేందుకు వీలు కల్పించాలని కోరారు. ప్యాక్ హౌస్ల నిర్మాణ రేటు పెంచాలని కోరారు. వేంపల్లిలో రైతు బజారు నిరుపయోగంగా ఉందని వినియోగం లోకి తీసుకురావాలని కోరారు. వి.ఎన్ పల్లి జెడ్పీటీసీ మాట్లాడుతూ... దోసకాయ, కర్బుజా,మిరప రైతులకు గిట్టుబాటు ధరలు లేవని ,కూలి డబ్బులు కూడా రావడం లేదని వారికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. గాలి వానకు అరటి పంటలు వేల ఎకరాలలో నష్టం వాటిల్లిందని అరటి రైతులను ఆదుకోవాలని కోరారు. సికే దీన్నె జడ్పీటీసీ మాట్లాడుతూ... జిల్లాలో గాలి వాన కారణంగా నష్టపోయిన పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన అరటి రైతులకు హెక్టారుకు ఎంత పరిహారం ప్రభుత్వం అందజేస్తుందో తెలుపాలని కోరగా సమగ్ర ఉద్యాన మిషన్ స్కీం కింద తిరిగి పంట వేసుకోవడానికి హెక్టారుకు రూ 70 వేలు ప్రోత్సాహకంగా నమోదు చేసుకున్న అరటి రైతులకు ప్రభుత్వం అందించనుందని హార్టికల్చర్ అధికారిని తెలిపారు. ఖాజీపేట మండల కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో సరఫరా అవుతున్న నకిలీ విత్తనాలపై చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే జిల్లా కడప కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కనీస వసతులు లేవని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పసుపు రైతుల కోసం మార్కెట్ యాడ్లో అదనపు గోడౌన్ నిర్మించాలని కోరారు. బి మఠం లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా షాప్ లు ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారని వాటిపై చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. చెరువుల్లో అనధికారికంగా ఎక్కువ లోతు గుంతలు తీయడం వల్ల ఇటీవల దాదాపు 5 మంది పిల్లలు చనిపోయారని వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కొన్ని చోట్ల జెడ్పీ భూములను ఆక్రమించుకున్నారని వాటిపై చర్యలుతీసుకోవాలన్నారు.ఇంకా పలువురు జెడ్పిటీసిలు స్థానికంగా ఉన్న సమస్యలను సభ ద ృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో అజెండాలోని అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిస్కరించే దిశగా క ృషి చేస్తామని జడ్పీ చైర్మన్ తెలిపారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు..

## విద్యుత్ షాక్ తో పాడు గేదె మృతి



**పాములపాడు మే 15 పల్లె వెలుగు** : మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో జడల శ్రీనివాసులు రుద్రవరం గ్రామం ఎస్సీ కాలనీలో త్రీఫేస్ కరెంట్ తో పడుగేద మ ృతి 70000 రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. విద్యుత్ నిర్లక్షం వీటికి కారణమని కాలని వాసులు తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.

## వావిలాల ఫ్రీ రెసిడెన్షియల్ చేరడానికి ఈనెల 18న జరిగే ప్రవేశ పరీక్ష



**పాములపాడు మే 15 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, క ృష్ణా నగర్ గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు %డ% వి కె ఎం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రెసరర్ ముడియాల.వెంకటరమణారెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రముఖ విద్యావేత్త %డ% ట్రస్ట్ చైర్మన్ వావిలాల కృష?మూర్తి అద్వర్యంలో స్థాపించిన వావిలాల క ృష?మూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్టు వారి ఫ్రీ రెసిడెన్షియల్ ఫర్ గర్ల్స్ హైస్కూల్ లో గ్రామీణ ప్రాంతాల్లో, ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలు 6,7,8 వ తరగతులలో చేరడానికి ఆదివారం పెట్టే ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్ పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వావిలాల క ృష?మూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రెజరర్ ముడియాల. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న గ్రామీణ బాలికలకు మాత్రమే ఈ ఫ్రీ రెసిడెన్షియల్ హైస్కూల్లో చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఈనెల-18 వ తేదీన ఆదివారం నిర్వహిస్తారన్నారు. ఆసక్తి ఉన్నవారు 6, 7,8 వ తరగతిలో ప్రవేశానికి, పాస్పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు జీరాక్స్ లు తీసుకురావాలన్నారు. ఆసక్తి కలిగిన గ్రామీణ ప్రాంత బాలికలు పరీక్షకు వచ్చే ముందు రోజు క్రింది నంబర్స్ కు ఫోన్ చేసి, తమ పేర్లు తెలియచేయాలన్నారు. వివరాలకు కళ్యాణదుర్గం.స్వర్ణలత (ప్రిన్సిపాల్ %డ%ట్రస్ట్ సెక్రటరీ) వావిలాల క ృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వివియస్ ఫంక్షన్ హాల్, గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర, రామేశ్వర నగర్,కర్నూలు సంప్రదించవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు 9848626114, 9000911477 ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు అన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేసిన డివిజనల్ అధికారి నూర్జహాన్



**నందవరం పల్లె వెలుగు మే 15** మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డివిజన్ పంచాయతీ ఆఫీసర్ నూర్జహాన్ సమావేశం ఏర్పాటు చేసి స్వర? పంచాయతీ ద్వారా చేసే ఆధార్ సీడింగ్ అసెస్మెంట్ అప్డేషన్ త్రాగునీరు పారిశు ద్ధ్యము చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరు ఇంటి పన్ను వసూలు విషయంపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది గ్రామాలలో పారిశుధ్య లోపం లేకుండా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ప్రతి ఇంటిని హిందీ సేకరించవలనని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పైప్లైన్లను రిపేర్ చేయించడం క్లోరినేషన్ చేయించడం ఈ కార్యక్రమాలు చేయవలెనని పంచాయతీ కార్యదర్శులకు సూచికడమైనది ఎక్కడైనా త్రాగునీటి సమస్య పారిశుధ్యం లోపం జరిగినట్లయితే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోబడునని సూచించడమైనది అదేవిధంగా నా గలిగిన గ్రామానందుగల చెత్తనుడి సంపద కేంద్రాన్ని సందర్శించి గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కార్యదర్శి ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి పుల్లయ్య డిప్యూటీ ఎంపీడీవో సందీప్ మండలం పంచాయతీ కార్యదర్శులు నౌ సన్న, రామారావు పాల్గొన్నారు

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**బనగానపల్లె మే 15 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా దంపతులు గురువారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దర్శనార్థము యాగంటి కి వచ్చారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. కార్యక్రమము నందు ఆలయ ఈఓ చంద్రుడు, యాగంటిపల్లె ఉప సర్పంచ్ మౌలీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్‌లో ఐఫోన్ల తయారీ వద్దన్న ట్రంప్.. అయినా తగ్గేదే లేదన్న యాపిల్!

భారత్‌లో ఐఫోన్ల తయారీని చేపట్టవద్దని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్‌కు సూచించినప్పటికీ, టెక్ దిగ్గజం మాత్రం తన ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. భారత్‌లో ఉత్పత్తిని విస్తరించడం ద్వారా యాపిల్‌కు గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. భారత్‌లో తయారీ రంగం అంతర్జాతీయ స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు అనుకూలంగా ఉందని, ఇక్కడ ఉత్పత్తి చేయడం ద్వారా యాపిల్ వంటి సంస్థలు పోటీతత్వాన్ని అందిపుచ్చుకోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక శాతం జూన్ త్రైమాసికం నుంచి "మేడ్ ఇన్ ఇండియా" ట్యాగ్‌తో ఉంటాయని యాపిల్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో, ఈ ప్రయోజనాలను కంపెనీ గుర్తించాలని వారు సూచించారు. "కంపెనీల పెట్టుబడి నిర?యాలు వారి పోటీతత్వంపైనే ఆధారపడి ఉంటాయి" అని వారు పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో భారత్‌లో తమ పెట్టుబడి ప్రణాళికలను మార్చుకునే ఉద్దేశం లేదని యాపిల్ కంపెనీ వర్గాలు స్పష్టం చేశాయి. దేశంలో భారీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన షెడ్యూల్ ప్రకారమే ముందుకు సాగుతుందని కంపెనీ ప్రతినిధులు వార్తా సంస్థ పీటీఐకి తెలిపారు.

# బాల్యవివాహాలతో అనర్థాలు... సీఐ గౌతమి

### శక్తి యాప్ ప్రతి ఒక్కరు వాడాలి
### చిన్నపిల్లలపై అఘాయిత్యాల గురించి
### అవగాహన కల్పించిన సిఐ గౌతమి

**బనగానపల్లె మే 15 పల్లె వెలుగు** బాల్య వివాహాలతో అనేక అనర్థాలు ఉన్నాయని గ్రామీణ ప్రాంతాలలో పదో తరగతి తర్వాత బాలికలకు బాల్యవివాహాలు చేయరాదని బాల్యవివాహాలు చేయడం వల్ల కలుగు అనర్థాల గురించి నంద్యాల మహిళ సీఐ గౌతమి వివరించారు. గురువారం బనగానపల్లె మండలం చెర్లో కొత్తూరు గ్రామం లో మహిళలకు, విద్యార్థినులకు అవగాహన సదస్సును సిఐ గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా వెంటనే మీ సమస్యను చెప్పుకోవడానికి వీలవుతుందని, ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ను చరవాణిలో ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవాలని సీఐ గౌతమి చెప్పారు. ఏ సమస్య ఉన్నా నేరుగా శక్తి యాప్ ద్వారా మెసేజ్ చేస్తే మీ సమస్యను పరిష్కరించడానికి వీలవుతుందని తెలిపారు. కార్యక్రమం లో గ్రామంలోని అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు పాల్గొన్నారు. అదేవిదంగా చిన్నపిల్లలపై జరిగే ఆఘయిత్యాల నివారణ గురించి వివరించారు. చిన్నపిల్లలను ఒంటరిగా , వదలరాదన్నారు. -స్వామి వివేకానంద లాంటి గొప్ప వ్యక్తుల గురించి ప్రజలకు వివరించిన సిఐ స్వామి వివేకానంద లాంటి గొప్ప వ్యక్తుల గురించి ప్రజలకు వివరించారు. మహిళలు ఎక్కడైతే అభివ ృద్ధి చెందుతారో అక్కడ ఆదేశం ఆ ప్రాంతం అభివ ృద్ధి చెందుతుందని స్వామి వివేకానంద అన్నారని ఆయన సూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. గ్రామం ఏర్పడిన నాటి నుండి మా ప్రాంతానికి ఈ విధంగా మహిళా సిఐ వచ్చి అవగాహన కల్పించడం ఇదే మొదటిసారి అని గ్రామ ప్రజలు అన్నారు. గ్రామ ప్రజలందరూ సిఐ గౌతమి కి క ృతజ్ఞతలు తెలిపారు.



# ముందస్తు అడ్మిషన్లుమరియు కార్పొరేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 15 ఏడి మునీర్ ఖాన్ గారికి వినతి పత్రం ముందస్తు అడ్మిషన్లపై వినతి పత్రం సమర్పించడమైన ది ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి. ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్లి విద్యార్థుల తల్లిదండ్రులు నిలువ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. జిల్లాలో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీలకు పాల్పడుతున్నాయని, అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా నడుస్తున్నాయని అయిన విద్యా శాఖ అధికారులు నిద్ర మత్తులో వున్నారని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్(%ూాఖీ%)జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ తెలిపారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..... జిల్లా లో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు ఎదేచ్ఛగా విచ్చల విడిగా బస్ ఫీజు , యూనిఫామ్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బుక్స్ ఫీజు నా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ఉన్నారు .విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ లకు పాల్పడుతున్నారు అన్నారు.విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు.బహిరంగంగా ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు విచ్చలవిడి తనానికి పాల్పడుతున్న విద్యా శాఖా అధికారులు మొద్దు నిద్రలో వున్నారని అన్నారు.కడప జిల్లా లోని కడప ప్రొద్దుటూరు బద్వేల్ మైదుకూరు జమ్మలమడుగు పోరుమామిళ్ల ఒంటి ప్రాంతాలలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నా ప్రవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ పై ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని,అధిక ఫీజులు అరికట్టాలని విద్య హక్కు చట్టం



పరిశ్రమలు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా పాలపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖలు చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి ఆధార్ సీడింగ్ : ఈవోపీఆర్డి



పల్లె వెలుగు శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రతి ఇంటి పన్ను చెల్లించే ప్రతి ఇంటి గ ృహ యజమానులకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి అని ఈ ఓ పి. ఆర్. డి. శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు 15 ,16, 17 తేదీలలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్ను చెల్లిస్తున్న ప్రతి ఇంటికి యజమాని ఆధార్ సీడింగ్ చేయాలని తెలియజేశారు. నివాసాలు భవనాలు తదితర వాటికి సంబంధించిన ప్రాపర్టీ ఎవరిది అనేది ఈ ఆధార్ సీడింగ్ వల్ల స్పష్టంగా తెలుస్తుందని ఈ ఆధార్ సీడింగ్ గ ృహ యజమానికి ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు డి.పి.ఓ సూచించిన తేదీలలో టార్గెట్ పూర్తి చేయాలని తెలియజేశారు.

## బనగానపల్లెలో ట్రాఫిక్ నియంత్రణకు గట్టి చర్యలు.. డిఎస్పి శ్రీనివాసులు



బనగానపల్లె మే 15 పల్లె వెలుగు బనగానపల్లెలో ట్రాఫిక్ నియంత్రణకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బనగానపల్లెలో అవుకుమెట్ల వద్ద నుండి పెట్రోల్ బంక్ కూడలి వరకు ఆర్ అండ్ బి వారి సహకారంతో పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతిరోజు 10 మంది పోలీసులకు ట్రాఫిక్ నియంత్రణ కోసము డ్యూటీలు వేయడం జరుగుతుందని తెలిపారు.

**జావేద్ అక్తర్ హుస్సేన్ పై రౌడీషీట్** పోలీస్ స్టేషన్లో నాలుగు కంటే ఎక్కువ కేసులు నమోదైన వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగిందని ఈ మధ్యకాలంలో ఎక్కువ కేసులు అలా నమోదైన జావేద్ అత్తర్ హుస్సేన్ పై రౌడీ సీటు ఓపెన్ చేయడం జరిగిందని ఇక్కడి నుండి అతని ప్రతి కదలికపై పోలీసులు నిఘా ఉంచుతారని తెలిపారు. ఈ మధ్యకాలంలో నమోదైన ఫోక్సో కేసు పై విచారణను త్వరగా పూర్తి చేయాలని సిఐ ఎస్ఐలను ఆదేశించినట్లు తెలిపారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు ....రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు...గురువారం సాయంకాలం ఈ నెల 17 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సీ క్యాంప్ రైతు బజార్, ప్రజా వేదిక కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందరరేగా కలెక్టర్ ముందుగా సి క్యాంప్ లో ఉన్న రైతు బజారు లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. ప్రతి షాప్ వద్ద బిన్ లను చేయాలని, నంబర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే.విధంగా పైన గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పనులు త్వరితగతిన చేయాలని, ఎప్పటికపుడు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అప్డేట్ ఇస్తూ ఉండాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. మార్కెట్ లోపల, బయట పరిసరాలు , టాయిలెట్ లు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. అనంతరం ధనలక్ష్మి నగర్ లో స్వఛ్ ఆంధ్ర పార్క్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న సందరరేగా అక్కడ కోడ్ ఏర్పాట్లను పరిశీలించారు..పార్కు లో ప్లాంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అటవీశాఖ అధికారిని ఆదేశించారు.. పార్కు సుందరీకరణ వివరాలను తెలియజేసే విధంగా ఫ్లెక్సీను రూపొందించాలన్నారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజావేదిక ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.. బందోబస్తు, పార్కింగ్, వేదిక తదితర ఏర్పాట్లపై ఎస్పీ, సి ఎం కార్యాలయ అధికారులతో కలిసి చర్చించారు.. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,



ఆంధ్రప్రదేశ్ రైతు బజార్ సీఈవో మాధవి లత, మార్కెటింగ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్,కర్నూలు ఆర్డీవో సందీప్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి,జిల్లా అధికారులు, నాయకులు తిక్కారెడ్డి పాల్గొన్నారు... అంతకుముందు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ తో కలిసి కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు.. ఎయిర్పోర్ట్ లో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు...

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన డీఈఓ



కర్నూలు పల్లె వెలుగు .......జిల్లా విద్యారంగం బలోపేతానికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు పంపి అత్యధిక పోస్టులు మంజూరు చేయించిన సందరరేగా గురువారం ఉదయం డీఈఓ యస్. శ్యామ్యూల్ పాల్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలిసి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో రాబోయే సంవత్సరానికి ఎటువంటి టీచర్ల కొరత లేకుండా జిల్లాకు కొత్త పోస్టులు, పాఠశాల మంజూరు చేయించడం పట్ల విద్యాశాఖ రాబోయే విద్యాసంవత్సరం లో నూతన ఉత్తేజం పొందుతుంది. నాణ్యమైన విద్యా బోధన అందించే లక్ష్యంతో క ృషి చేశారని ఇందుకు జిల్లా విద్యాశాఖ పక్షాన జిల్లాకలెక్టర్ కు క ృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ క ృషి వల్ల 49 ఫౌండేషన్ స్కూళ్లు, బేసిక్ ప్రైమరీ స్కూళ్లు 278, మోడల్ (ప్రైమరీ స్కూళ్లు 754, అప్పర్ స్కూళ్లు 32, హైస్కూల్లు 337 మొత్తం 1455 స్కూళ్లు జీఓ 117 రద్దు తర్వాత ఏర్పడ్డాయి.ఇందులో భాగంగా "కన్వర్జన్ ఆఫ్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్స్ కింద 251 పోస్టులు ఆదర్శ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పోస్టులుగా మంజూరయ్యాయి. సరస్ గా ఉన్న97 పోస్టులను అవసరమైన ఖాళీలకు అనుగుణంగా కన్వర్ట్ చేయడం జరిగింది. కొత్తగా 86 హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు, 957 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 406 యస్జీటీ పోస్టులు కలుపుకుని మొత్తం 1449 మంజూరయ్యాయి. అలాగే జిల్లాలో 97 అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, జిల్లాలో 2798 అన్ని కేటగిరీలలో ఖాళీలు ఉన్నాయి ప్రధానోపాధ్యాయులు 5 మరియు టీచర్లు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఖాళీలు 2713 వున్నాయి. స్కూల్ అసిస్టెంట్ కన్వర్ట్ ద్వారా 251 యస్,జి. టీ కన్వర్ట్ ద్వారా 93 పోస్టులు అప్ గ్రేడ్ ద్వారా 100పోస్టులు, కొత్తగా స ృష్టించిన ఖాళీలు 1449, సర్ ప్లస్ షిఫ్ట్ ద్వారా 1143 పోస్టులు కలిపి మొత్తం 8047 జిల్లావ్యాప్తంగా ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఖాళీలు ఉన్న జిల్లాగా కర్నూలు గుర్తించడం అయినది.

## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పున ప్రతిష్ట మరియు 3వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజ కార్యక్రమాలు.



రుద్రవరం ప్రతినిధి మే 15 పల్లె వెలుగు : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లి పొలిమేరలో వెలసిన పురాతన దేవాలయం శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శివ, పార్వతి నందీశ్వర స్వామి పున:ప్రతిష్ట మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఈశ్వరుడు పార్వతి దేవి విమాన కలశ జీరో?ద్ధరణ, మరియు వకులా మాత విగ్రహ ప్రతిష్ట తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు శ్రీ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు వారి చేతులమిదుగా దేవస్థానం ప్రధాన అర్చకులు గోపి శర్మ ఆధ్వర్యంలో జరుగుతుందని, అలాగే శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం జరుగునని ఆలయ కమిటీ అధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం రంగనాయకులు శెట్టి, కోశాధికారి ఈడిగ కానాల వెంకట నరసింహులు తెలిపారు. ఈ సందరరేగా ఈనెల 18 మరియు 19 తారీకులలో విశేష పూజలు,హెూమాలు మరియు విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని, అలాగే కళాకారులచే కోలాటం ప్రదర్శన ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. 19న పున ప్రతిష్ట అనంతరం శ్రీ భువనేశ్వరి పీఠాధిస్వర్లు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వాముల వారిచే కుంబాభిషేక మహెూత్సవం కార్యక్రమం విశేషంగా జరుగుతుందని, అనంతరం 19వ తారీకున తిరుమల తిరుపతి దేవస్థానం మధుర వ్యాఖ్యాత శ్రీ శ్రీ శ్రీ డా,, దివి హయగ్రీవాచార్య వారిచే ప్రవచ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు జరుగు సందరరేగా ఈ నెల 18,19 (ఆదివారం, సోమవారం) తేదీలలో వచ్చిన భక్తులకు మరియు ప్రజానీకానికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదానం మరియు రాత్రి అల్పాహారం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే హెూమాలలో పాల్గొనేవారు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనాలని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

## నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత రాకుండా చూస్తా**

**నంద్యాల మెడికల్ కళాశాల ఆవరణలో సూపర్ స్పెషాలిటీ విభాగం ఏర్పాటు చర్యలు.**



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి అభివ ృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని, 600 పడకలకు ఏర్పాటు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి పేసెంట్ ను కర్నూలు జిజి హెచ్ కు రెఫర్ చేయవద్దని ఆసుపత్రి సూపరేంటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరీ కి ఎంపీ సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు, కాన్సర్ , తదితర రోగులకు ఇక్కడే మంచి వైద్యం అందాలని చెప్పారు. ప్రతి పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు వ్రాయవద్దన్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య మెరుగుదలకు, ఆసుపత్రి కి వచ్చిన మహిళలు కు విశ్రాంతి తీసుకునేందుకు నూతన గది నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఎంపీ వెంట ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏ డి మస్తాన్, డాక్టర్ సలీమున్నిసా, సెంట్రల్ సివిల్ సప్లయ్ మెంబర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి,, జోనల్ రైల్వే వినియోగదారుల కన్సటెంట్ కమిటీ మెంబెర్ వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ వద్దు.. వ్యవసాయం ముద్దు... సిపిఐ

**ఏపిఐఐసి భూములను సీడ్ పార్క్ కేటాయించాలి**

**తంగడంచ ఫారం భూముల్లో సోలార్ ఏర్పాటు కి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం.సీపీఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు**



జూపాడుబంగ్లా మే 15 (పల్లె వెలుగు ) దేశంలోనే అత్యంత నాణ్యమైన విత్తనాలు గతంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రస్థాయిలో సీడ్స్ విత్తనాలను సరఫరా చేసేది. నల్లరేగడి పొలాలు కలిగిన తంగడంచ ఫారం భూముల్లో సోలార్ ఏర్పాటు చేయడం తగదని, వ్యవసాయ అభివ ృద్ధి చేయాల్సిన భూముల్లో సోలార్ ఏర్పాటుకు భూములు కేటాయిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి అడ్డుకుంటామని జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడారు. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సుమారు కొన్ని వందల మందికి ఉపాధి ఉండేదన్నారు . తంగడంచ ఫారం 1600 ఎకరాల ప్రభుత్వ భూముల్లో నాణ్యమైన విత్తనాల పండించి రైతులకు సరఫరా చేసేవారన్నారు. నల్లరేగడి భూములు ఇప్పుడు అడవిలా.. తలపిస్తుంది అన్నారు. నల్లరేగడి భూములను సోలార్ కు అప్పగించడానికి ప్రయత్నం చేస్తుందని, సోలార్ కు మెట్ట ప్రాంత భూములు ఉపయోగించాలని అంతేకానీ వ్యవసాయ అభివ ృద్ధికి ఉపయోగించే భూములను సోలార్ కు కట్టబెడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఈ భూములను నమ్ముకొని భాస్కరపురం, తంగడంచ, జూపాడుబంగ్లా, తాటిపాడు, ప్రాతకోట, లక్ష్మాపురం, మండ్లేము గ్రామాల ప్రజలు ఆధారపడ్డారని వారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మెగాసిడ్ పార్కును ప్రారంభించాడని మెగాసిడ్ పార్కు పరిధిలోకి ఈ భూములను తీసుకొచ్చి అభివ ృద్ధి చేయాలన్నారు. లేని పక్షంలో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.సోలార్ కి వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు మాట్లాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో సీపీఐ మండల నాయకులు నరసింహ, శ్రీరాములు, మాగబుల్ బషా తదితరులు పాల్గొన్నారు..

## నేటి తరం యువ రాజకీయ నాయకులకు మంత్రి ఫరూక్ ఆదర్శనీయులు

### మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్

### 75 వ పుట్టినరోజు వేడుకల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ):సుదీర రాజకీయ అనుభవం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు కీలకమైన శాఖలకు మంత్రిగా, విభజిత ఆంధ్రప్రదేశ్ లో కూడా అసెంబ్లీ స్పీకర్ గా, రెండు పర్యాయాలు మంత్రిగా, ప్రస్తుత రాష్ట్ర న్యాయశాఖ, ముస్లిం మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ రాష్ట్రాభివ ృద్ధికి చేసిన సేవలు మరువలేనివని, మున్సిపల్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రవేశం చేసి, ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ విజయం సాధించి నంద్యాల అభివ ృద్ధికి బాటలు వేసి సాధారణ పౌరుడుగా నంద్యాల్లో కలియ తిరుగుతూ అన్ని వర్గాల వారుకి అందుబాటులో ఉన్న ఎన్ ఎం డి ఫరూక్ నేటి యువతరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని, మా లాంటి యువ ఎంపీ లకు మార్గదర్శకుడని, ఫరూక్ 75 వ పుట్టినరోజు వేడుకలలో తాను పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సొంతగా భారీ కేక్ తెచ్చి కట్ చేసి మంత్రి ఫరూక్ కు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిసి అన్నారు . మంత్రి ఫరూక్ భవిష్యత్తులో కూడా ఆనందం, ఆరోగ్యంగా ఉండేలా ఆ దేవుళ్ళు దీవించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల ప్రశాంతంగా ఉండేందుకు మంత్రి ఫరూక్ క ృషి వెలకట్టలేనిధన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. మే 15 .పల్లె వెలుగు ):రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం నంద్యాల ఆర్ అండ్ బి అతిథి గ ృహంలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నా మిత్రుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘ మంత్రి వర్గ సహచరుడు ప్రస్తుత రాష్ట్ర న్యాయ, ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ 75 వ పుట్టినరోజు ను పురస్కరించుకొని నంద్యాలకు వచ్చానన్నారు. ఇంత దూరం మీరూ వచ్చారంటే మీ ఇద్దరి అనుబంధం, స్నేహం తెలియజేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## 17న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వచ్ఛ దివస్ స్ లో బీట్ ద హీట్



సిరివెళ్ల(పల్లె వెలుగు 17న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వచ్ఛ దివస్ స్ లో బీట్ ద హీట్ సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఈనెల 17 మూడవ శనివారం నిర్వహించే స్వఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ కార్యక్రమాన్ని వాడవాడల గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలందరూ అధిక ఉషో?గ్రతలు ఎండ వేడి మని ఎదుర్కొనేందుకు తగిన జాగ్రత్తలు వహిస్తూ చల్లటి వేసవిగా అధిగమించాలని ఎంపీడీవో సూచించారు ఉదయం 12 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ సూర్యర శ్మిలో తిరగకుండా నీటిని తాగుతూ నీడన ఉండే విధంగా జాగ్రత్త వహించాలన్నారు గ్రామపం చాయతీలు ప్రధాన కూడళ్లల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిం చాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ప్రతి గ్రామంలో దండోరా వేయించి అధిక ఉషో? గ్రతల నుండి ప్రభుత్వాధికారులు ప్రజలు ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించేలా క ృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో క ృషి చేస్తూ ఈనెల 17 శనివారం నిర్వహించే స్వఛరేదంగా స్వఛ్ దివస్ కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలియజేశారు.

## మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల రెడ్ క్రాస్



నంద్యాల ప్రతినిధి. మే 15 . పల్లె వెలుగు ): నంద్యాల శాసనసభ్యులు మైనార్టీ శాఖ న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సార్ కి జన్మదిన శు భాకాంక్షలు నంద్యాల రెడ్ క్రాస్ బ ృందం తెలియజేసారు.

## కౌలు రైతులకు అవగాహన సదస్సు.



బేతంచెర్ల మే 15పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం బుగ్గాని పల్లె గ్రామం లో కౌలు రైతులకు, కౌలు పత్రాలపై ,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సంవత్సరం లో కౌలుకు తీసుకున్న రైతులు వెంటనే కౌలు పత్రాలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు పొందాలంటే వెంటనే కౌలు పత్రాలు తీసుకోవాలని,బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు.కౌలు పత్రాలకు విఆర్ఓ లేదా అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించాలని ఎఓ కిరణ్ కుమార్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో బుగ్గానిపల్లె హార్టికల్చర్ అసిస్టెంట్ శివ పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ విద్యార్థుల విజయ భేరి








**బీసీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే ఈ సన్మానాలు**

**జూన్ 15 న తల్లికి వందనం ద్వారా రూ. 15,000 అందజేత**

**జూన్ నుంచి అన్ని హాస్టల్స్ లో సన్న బియ్యంతో భోజనం**

**200 మందికి సర్టిఫికెట్స్, మెమొంటోలు, 22 మందికి నగదు పురస్కారాలు**

**ఎస్. సవిత, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి**

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 15 పల్లె వెలుగు** రాష్ట్రంలో బీసీ విద్యార్థుల విద్య కోసం బలమైన పునాదులు వేయటం వల్లే నేటి పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బీసీ సంక్షేమ, మహాత్మ జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించటం గర్వించదగ్గ విషయన్నారు. విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో సూర్తీ నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు. అందుకు అనుగుణంగా టీచర్లు, విద్యార్థులు కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు భావితరాల భవిష్యత్ కోసం పటిష్టమైన విద్యా వ్యవస్థ కోసం పునాదులు వేస్తున్నారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణా పనులను శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం క్రింద ప్రతి ఇంట్లో చదువుకునే ఆడబిడ్డకు జూన్ 15 న రూ. 15,000 అందిస్తామని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీసీ సంక్షేమ వసతి గ ృహాల్లో మరమ్మతులు, తదితర మౌలిక ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల్లో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది పది, ఇంటర్ ఫలితాల్లో బీసీ గురుకులాలు, హాస్టల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందనలన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 109 గురుకులాల్లో 108 గురుకులాలు మా ప్రభుత్వ హయాంలో వచ్చినవేనన్నారు. ఆనాడు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలను విద్యా పరంగా ప్రోత్సహిస్తే అదే సూర్తీని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకులాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం బీసీ గురుకులాలు, హాస్టళ్లను మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం అభివ ృద్ధి చేస్తుందన్నారు. వెనుకబడిన తరగతుల పిల్లలు అన్నిరంగాల్లో అభివ ృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని హాస్టల్స్ లో ఏపీఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు తీసుకుని భోజనంఅందిస్తున్నామన్నారు. బీసీ యువతకు సివిల్ సర్వీసులో శిక్షణతోపాటు, మెగా డీఎస్సీకి శిక్షణను అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యా కూడా అందిస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా మహాత్మ జ్యోతిబా పూలే గురుకులాల్లో చదివామనే చెప్పుకునేందుకు గర్వంగా ఉండాలని, ఎంజేపీ గురుకులాల్లో చదివానని అందరూ గర్వంగా చెప్పుకునేలా విద్యాలయాలను తీర్చి దిద్దుతున్నామన్నారు. పిల్లలకు ఇష్టమైన రంగంలో తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ ను అవసరం మేరకే వినియోగించాలని ఎక్కువగా వినియోగించవద్దని.. ఆ సమయాన్ని విద్యపై కేటాయించి జీవితంలో ఉన్నత విద్యావంతులుగా ఎదిగేందుకు వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే రాష్ట్రంలో అన్ని బీసీ సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. విద్యా దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ త్యాగాలను మనందరం గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా జ్యోతిబా పూలే, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ ల చిత్ర పటాలకు మంత్రి పూల మాలలు అర్పించారు.

బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యన్నారాయణ మాట్లాడుతూ ఏ విద్యార్థి అయినా నిరంతరం శ్రమిస్తేనే ఉన్నతంగా తన జీవితంలో స్థిరపడతారన్నారు. జీవితంలో తపనతోపాటు ఏదైనా సాధించాలనే లక్ష్యం ఉండాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగల్గుతారన్నారు. ముగింపు సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే ప్రతిభను నిరంతరం కొనసాగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, బీసీ సంక్షేమ హాస్టల్స్ నుంచి 200 మందికి బ్యాగులు, సర్టిఫికెట్స్, మెమొంటోలు అందించారు. ప్రథమ, ద్వితీయ, త ృతీయ బహుమతులు పొందిన 22 మందికి నగదు పురస్కారాలు అందించారు. ఇందులో 8 మంది బీసీ హాస్టల్స్ కు చెందినవారు కాగా 14 మంది ఎంజేపీ స్కూల్స్, కళాశాలలకు చెందినవారున్నారు.. ప్రథమ బహుమతి పొందిన 12 మందికి ఒక్కొక్కరికీ రూ. 20,000 చొప్పున, 7 మందికి ఒక్కొక్కరికీ రూ. 15,000 చొప్పున, ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ. 10,000 చొప్పున నగదు పురస్కారాలు అందించారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల డాక్టర్ ఏ. మల్లిఖార్జున్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల సొసైటీ కార్యదర్శి పీ. మాధవీలత, ఏ. క ృష? మోహన్, తదితరలు పాల్గొన్నారు

## గుంతలు పూర్చడంలో అధికారుల నిర్లక్ష్యం -సిపిఎం



**బేతంచెర్ల మే15( పల్లె వెలుగు)** బేతంచెర్ల పట్టణంలోని భారత్ బేకరీ లైను లో నగర పంచాయతీ అధికారులు పైపు లీకేజీ ఉందని జెసిబి తో గుంత తీశారు.తర్వాత పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు తెలిపారు.సిపిఎం పార్టీగా గుంత తవ్విన ప్రాంతంలో నిలబడి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వాటర్ పైప్ లైన్ లీకేజీ ఉన్నందున వాటిని సరి చేసిన తర్వాత ఈ గుంతని పూర్చకపోవడం చాలా దారుణం అని అన్నారు. వాహనదారులు వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యం వహించారని వారు అన్నారు. అధికారులకు ఎవరో ఒకరు కిందపడి దెబ్బలు తగిలిన తర్వాత అధికారులు స్పందిస్తారా అని ప్రశ్నించారు. అయితే నగర పంచాయతీ కౌన్సిలింగ్ సమావేశంలో గుంతలు పూడ్చడానికి కొంత నిధులు కేటాయించిన మరి ఇక్కడ సరిగ్గా వేయకపోవడానికి కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, లేక అధికారుల నిర్లక్ష్యమా అని వారన్నారు.ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న కూడా పట్టించుకోకపోవడం ఏమిటని, ఇక్కడ ఉండేటువంటి గుంత పైన మట్టి మాత్రమే ఉందని పొరపాటున వర్షాలు ఎక్కువ పడి వాహనదారులు ఎక్కువ తిరిగే సందరరేలో అలాగే గుంతలో పడే అవకాశం ఉందని వారు అన్నారు. తక్షణమే నగర పంచాయతీ అధికారులు స్పందించి, ప్రజలకు ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీగా నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మరియు లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జూనియర్ కళాశాలల అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని పిడియస్ యు ఆధ్వర్యంలో ఆర్ఐఓకు వినతి



**కడప ఇంచార్జ్ పల్లె వెలుగు మే 15** జిల్లాలో అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని ఇంటర్ ప్రాంతీయ పరవేక్షణ అధికారి ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్యకు గురువారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో కడప జిల్లా కేంద్రంలోని ఆర్ఐఓ కార్యాలయం ఆవరణంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. జిల్లాలో కార్పొరేట్ నారాయణ,శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యాలు పిఆర్ఓల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని విద్యార్థులకు కనీస సౌకర్యాలు తగినన్ని మరుగుదొడ్లు కూడా లేవు అన్నారు. ప్రధానంగా కడప నగరంలో కోటిరెడ్డి సర్కిల్ ప్రాంతంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులకు వెళ్లే దానికి దారి కూడా లేదని, కళాశాల నిర్వహించేటప్పుడు ప్రతిరోజు నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న పోలీస్ అధికారులు ఏం చేస్తున్నట్లు అని , ఎలా అనుమతి కార్పొరేట్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు ఇంటర్ అధికారులు ఇచ్చారని మండిపడ్డారు.అదేవిధంగా కార్పొరేట్ నారాయణ జూనియర్ కళాశాలలకు ఏ ఒక్కటి కూడా హాస్టల్ అనుమతి లేకపోయినా హాస్టల్ పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా ఇంటర్ అధికారులు స్పందించి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాపాడాల్సిన బాధ్యత వారి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు వెంకటేష్, అఖిల్ నాయుడు,రాజా తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నడుపుతూ స్కిడ్ ఐ పడి వ్యక్తి మృతి



**అమరాపురం పల్లె వెలుగు మే 15:** మండల పరిధిలోని ఉదుగురు కాచికుంట గ్రామ మధ్యలో ద్విచక్ర వాహనం అతివేగంతో నడిపి స్కిడ్ అయి పడి వ్యక్తి అక్కడికక్కడే మ ృతి చెందాడు. మ ృతుడి వివరాలు మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం గుడ్డద హల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ (26)గా పోలీసులు గుర్తించారు. మ ృతుడు అమరాపురం మండలం కెంకెర గ్రామంలో వివాహం చేసుకున్నట్లు సమాచారం. అమరాపురం నుండి కెంకెర గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం తల్లి జయమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని మడకశిర ప్రభుత్వాసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించినట్లు జమీందారు మధు తెలిపారు. ప్రమాదం పై వివరాలు పోలీసుల దర్యాప్తుల్లో తెలియాల్సి ఉంది.

## అమరాపురం పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఎస్.పి నరసింగప్ప

**అమరాపురం పల్లె వెలుగు మే 15**: అమరాపురం పోలీస్ స్టేషన్ను పెనుగొండ డి.ఎస్.పి నరసింగప్ప గురువారం సాయంకాలం తనిఖీ చేశారు. ఈ సందరరేగా పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో కేసు వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ అక్రమ మద్యం, పేకాట తదితర అసంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర రూరల్ రాజ్ కుమార్, ఏఎస్ఐ రామాంజనేయులు, వెంకట రమణ నాయక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్ణ గెడ్డలో వినాయకుడు



**అమరాపురం నంది పత్రిక పల్లె వెలుగు మే15**: మండల కేంద్రమైన అమరాపురం గ్రామానికి చెందిన బుడ్నారు యంజెరప్ప వక్క తోటలో ఉన్న సూర్ణ గెడ్డ లో వినాయకుడు దర్శనం, సూర? గెడ్డ పూతరేకులను రైతు అటువైపు వెళ్లి చూడగా వినాయకుడు బొమ్మ ఉండటంతో ఆశ్చర్యమేసిందన్నారు. దీంతో దారిలో పోయేవారు ఇరు ప్రక్కల ఇరుగుపొరుగువారు వచ్చి చూసి వినాయకుడు ఇలా ఉండడం విశేషమని అనంతరం పూజలు నిర్వహించారు. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో తండోపతండాలుగా ప్రజలు వచ్చి వినాయకున్ని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## రైతులకు కౌలు కార్డుల ద్వారా అనేక లాభాలు



గడివేముల మండలంలోని వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా నిర్వహించు సి సి ఆర్ సి సదస్సులు ఈ రోజు కరి మద్దెల గ్రామంలో విధి విధానాలను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కౌలు కార్డు 11 నెలల కాల వ్యవధి ఉంటుంది. భూ యజమానికి భూమి పైన పూర్తి హక్కు, కౌలుదారునికి / సాగుదారునికి పంటపైన పూర్తిహక్కు ఉంటుంది మరియు కౌలుదారుడు బ్యాంకు రుణము పొందుటకు కూడా అర్హుడు అవుతాడు.

**కౌలు కార్డు పొందుట వలన కలుగు లాభాలు** 1) కనీస మద్దతు ధర పై ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు 2) పంటల బీమా వర్తించుటకు 3) పంట నష్టపరిహారం పొందుటకు 4) సబ్సిడీలో విత్తనాలు పొందుటకు 5) బ్యాంకులో రుణ సదుపాయం పొందుటకు 6) యాంత్రికరణలో భాగంగా యంత్రాలు కొనుగోలు చేయుటకు 7) ఆర్ ఎస్ కే ద్వారా ఎరువులను పొందుటకు అర్హత కలిగినటు వంటి ప్రతి రైతు వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సిబ్బందితో సంప్రదించి యజమాని మరియు కౌలుదారుడు వచ్చి భూ యజమాని యొక్క వన్ బి ,ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు మరియు కౌలు దారుని యొక్క ఆధార్ కార్డు , ఫోన్ నెంబర్ ఇరువురి ఫోటోలు తీసుకొచ్చి అప్లికేషన్ పత్రము పూరించి వారి సమక్షంలో ఫోటో దిగి విఆర్ఓ లాగిన్ లో అర్హులైన రైతులు లబ్ధి పొందవలసిందిగా తెలియజేయడమైనది.

## జర్నలిస్టులు అక్రిడిటేషన్ నిబంధనలపై సబ్ కమిటీ


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

**(-అమరావతి, )** ఆంధ్రప్రదేశ్ లోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల నిబంధనలపై అధ్యయనం చేయడానికి రాష్ట్రప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేరశారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు పార్థసారథి, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్ లు ఉంటారు. క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడంతో ప్రస్తుతం ఉన్న ప్రెస్ అక్రిడిటేషన్ల గడువు(ఎక్స్ టెన్షన్) పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీఓ నెంబరు 38 ద్వారా చిన్న, స్థానిక పత్రికలను పూర్తిగా నిర్వీర్యం చేసేసింది. వర్కింగ్ జర్నలిస్టులకి ప్రెస్ అక్రిడిటేషన్ తీసుకోవడానికి భర్తీచేయలేనన్ని నిబంధనలు పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత చిన్న, స్థానిక పత్రికలకు వెసులు బాటు కల్పించింది. ప్రభుత్వ ప్రకటనలు కూడా విడుదల చేస్తున్నది. జర్నలిస్టు అభ్యర్థనపై ప్రెస్ అక్రిడిటేషన్ రూల్స్ అండ్ రెగ్యులైజేషన్స్ మార్చి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు అడుగులు వేస్తున్నది. గత క్యాబినెట్ లో చర్చకు వచ్చిన అంశాలకు నేడు కార్యరూపం దాల్చడం విశేషం. అయితే ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా కొత్త అక్రిడిటేషన్లు రాకపోవడంపై జర్నలిస్టులు కాస్త ఇబ్బంది పడుతున్నారు. అయితే కూటమీ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు కూడా ఇస్తామని చెప్పడం, దానికి ప్రెస్ అక్రిడిటేషన్ నిబంధన కూడా ఉండటంతో అన్నింటినీ ఒకేసారి అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టినట్టుగా కనిపిస్తున్నది. నూతన అక్రిడిటేషన్ కు సంబంధించిన కొత్త విధివిధానాలు రూపొందించడానికి సమయం పడుతున్నందున మరో మూడు నెలలు అక్రిడిటేషన్ కార్డులు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పులిమద్ది మరియు రాయమాలుపురం గ్రామాలలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి :: మే 15 పల్లె వెలుగు** 15.05.2025 వ తేదీన పులిమద్ది మరియు రాయమాలుపురం గ్రామాలలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మురళీ కృష? మాట్లాడుతూ గ్రామంలో కౌలుకు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగివుండాలి అని ఈ పత్రాల వలన కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పంట నమోదు,పంట నష్టపోతే ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు పండించిన పంటను ప్రభుత్వానికి అమ్ముకోవడానికి ఈ కార్డు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే పంట సాగుదారు హక్కు పత్రాలు ఇవ్వడానికి భూ యజమానులు కూడా సహకరించవలెనని ఇందువలన భూ యజమానులు భూమి పై ఎటువంటి హక్కులు కోల్పోరని కేవలం కౌలుదారులకు సాగుచేసిన పంట పై మాత్రమే హక్కు ఉంటుందని చట్టంలో పొందుపరచడం జరిగిందని,ఈ పత్రం యొక్క కాల పరిమితి కేవలం 11 నెలలు అని తెలపడమైనది.కావున కౌలు కి సాగు చేస్తున్న ప్రతి రైతు గ్రామ రెవెన్యూ అధికారులని సంప్రదించి పంట సాగుదారు హక్కు పత్రాలు పొందాలని కోరడమైనది. ఈ సమావేశం నందు వ్యవసాయ సహాయ సంచాలకులు రెగ్యులర్ నంద్యాల వారు శ్రీ డి. రాజశేఖర్ ,మండల వ్యవసాయ అధికారి ప్రసాదా రావు, సర్పంచ్ రఘురామిరెడ్డి రైతు సంఘ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి , మునగాల రమణా రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సురేష్ రెడ్డి ,కిరణ్ కుమార్ గ్రామ రెవెన్యూ అధికారి వెంకట సుబ్బా రెడ్డి ,అశోక్ పంచాయతీ కార్యదర్శులు స్వర?శ్రీ , భీమి రెడ్డిమరియు ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి నంద్యాల.



## సాగునీటి పన్ను చెల్లించండి



**పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రైతులు సాగునీటి పన్ను చెల్లించాలని మండల తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశించారు సిరివెళ్ల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ వి ఆర్ ఓ ల తో సమావేశమై కేసీ కెనాల్ తెలుగు గంగా బోరు బావులు తదితర నీటి తడి ఆరు తడి మెట్ట పొలాలు కలిగినటువంటి రైతులు ప్రతి ఒక్కరు పన్ను వసూలు చేయాలని వీఆర్వోలకు సూచించారు 1429 నుండి 1435 పసిలీల వరకు 6% వడ్డీతో కలిపి పన్నులు వసూలు చేయాలని తాసిల్దార్ విఆర్ఓ లను ఆదేశించారు మెట్టకు 105 రూపాయలు నీటి తడి పొలాలకు 2005 ప్రకారం పన్ను చెల్లించాలని సూచించారు. గ్రామ వీఆర్వోలు విఆర్ఏలు తలారులు పన్ను వసూళ్లపై ప్రత్యేక ద ృష్టి పెట్టి 100% వసూళ్లకుక ృషి చేయాలని తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్. ఐ.సి. హెచ్ రాఘవేంద్ర కుమార్, డీ.డీ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊయల సేవ



**శ్రీశైలం మే 15 పల్లె వెలుగు** మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం (15.05.2025) శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర?మి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## పారిశుద్ధ్య కార్యక్రమం



**శ్రీశైలం మే 15 పల్లె వెలుగు** స్వఛ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా (15,05,2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్త ృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. జరిగిన స్వఛ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర మంత్రివర్యులు నస్యం ఫరుక్ జన్మదిన వేడుకలను నిర్వహించిన 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు








## ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువ నాయకులు నస్యం ఖలీల్......

నంద్యాల ప్రతినిధి::మే 15 పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని 38 వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో మంత్రివర్యులు నస్యం ఫరుక్ పుట్టినరోజు వేడుకలునిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కుమారుడు యువ నాయకులు నస్యం ఖలీల్ పాల్గొన్నారు అనంతరం వార్డు నాయకులు కలిసి 38 వార్డ్ పరిధిలో ఉన్న 200 మంది నిరాశ్రయులకు వృద్ధులకు, పేద ప్రజలకు అరటిపండు,బెడ్ ప్యాకెట్లు,పండ్లు ,ప్రజలకు పంపిణీ చేశారు,యువ నాయకులు నస్యం ఖలీల్ మాట్లాడుతూ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ 75 పుట్టినరోజు ఈరోజు జరుపుకోవడం శుభ పరిణామని నంద్యాల నియోజకవర్గంలో ప్రజాదారణ పొందిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది కచ్చితంగా ఎన్ఎండి ఫరుక్ అని తెలియజేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నంద్యాల ప్రజలకు సేవ చేయడంలో నస్యం కుటుంబంముందుంటుందని తెలియజేశారు,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు కు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నట్లు తెలిపారు,38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ మన పెద్దాయన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ నంద్యాల ఎమ్మెల్యే కావడం రాష్ట్రంలో మంత్రి కావడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టం అని ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ నస్యం కుటుంబం అధికారంలో ఉన్న లేకున్నా సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ కుటుంబానికి కే చెల్లిందని అటువంటి వారి ప్రియతమ నేత పెద్దాయన 75 వా పుట్టినరోజు వేడుకలు వైయస్సార్ నగర్ లో ఘనంగా నిర్వహించడం అనేది సంతోషం గా ఉందనితెలిపారు,ఇలాగేమనమంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ ??సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ఇంకా మీ సేవలు ఉపయోగపడాలని మనసూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో 38 వార్డ్ టిడిపి నాయకులు , కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు........

# కర్ణాటక మంత్రి కె ఎన్ రాజన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



మడకశిర (పల్లె వెలుగు మే 15: కర్ణాటక రాష్ట్ర పావగడ పర్యటనలో భాగంగా మడకశిరకు విచ్చేసిన కర్ణాటక సహకార శాఖ మంత్రివర్యులు కె.ఎన్. రాజన్న ని స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆత్మీయ స్వాగతం పలికి మహార్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో రాజన్న ని ఘనంగా సత్కరించారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాల గురించి సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మరియు మడకశిరలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి కర్ణాటక మంత్రి రాజన్న స్వయంగా ఎం.ఎస్. రాజు, తిప్పేస్వామి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జీజే రాజన్న, కన్వీనర్ లక్ష్మీనారాయణ, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు



వెల్దండ,మే,16(నంది పత్రిక)పల్లె వెలుగు ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి లంబాడి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి బొకే పూలమాల శాలువాతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. శంకర్ నాయక్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాసింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఈదురుగాలులకు కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు.









## అధికారులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది చొరవతో సమస్య పరిష్కారం

కేసముద్రం, మే 15 పల్లె వెలుగు గురువారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులతో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలి ప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడ్డ సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్ సమీపంలోని చెట్టు కూలి రెండు విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా గురువారం వారాంతపు సంత కావడంతో ప్రజలకు రాకపోకలు నిలిచాయి. విషయం తెలుసుకున్న పోలీస్, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిన చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.



# తెలుగు వారి సంప్రదాయాలను మంటగలుతున్న కాంగ్రెస్.

## మాజీ జెడ్పిటిసి - డాక్టర్ ధ్యాప విజితా రెడ్డి

### వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం: తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి దాప్యా డాక్టర్ విజితా రెడ్డి ఆవేదన.



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి దాప్యా డాక్టర్ విజితా రెడ్డి మాట్లాడుతూ , ఈ తెలంగాణ లో రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి ఆవేద వ్యక్తం చేశారు.అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సీరియస్గా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది.తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క %--% సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం,తుడిపించడం దుర్మార్గమైన, అవమానకరమైన,అత్యంత హీనమైన చర్య..యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని ఆమె డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే,నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని మాజీ జెడ్పిటిసి హెచ్చరించారు...

# వీరవనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు అవమానకరం..

రాణి రుద్రమదేవి సమ్మక్క సారక్క లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ.

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని విదేశీ మహిళల కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టిన కాంగ్రెస్ సర్కారు..

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 15: తెలంగాణ ఆడబిడ్డలతో సుందరీమణుల కాళ్ళు కడిగించిన అధికార యంత్రాంగం.. శివ పార్వతుల పాదాలను తెలంగాణ మహిళలు కడుగుతే పుణ్యం వస్తుందే...కానీ విదేశీ అందగత్తెల కాళ్లు కడిగి వారి మెప్పు పొందడం కోసమేనా మంత్రి సీతక్కు... విదేశీ అందగత్తెల కాళ్లు కడిగి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడం..సభ్య సమాజం తలదించుకుంటుంది. శివుని సన్నిధిలో అభిషేకాలు జరగాలే కానీ విదేశీ మహిళల కాలు కడగడం కాంగ్రెస్ పార్టీ శివుని అవమానపరిచినట్లే.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పి విదేశీ మహిళల కాలు కడిగిస్తారా! ఇదేనా తెలంగాణ ఆత్మగౌరవం సీతమ్మ.. కుర్చీ మీద కూర్చోబెట్టి మరీ ఇత్తడి తాంబాలంలో మినరల్ వాటర్తో శుభ్రం చేస్తారా! ఇదేనా ఆత్మగౌరవం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడగడం, తుడవడం, దుర్మార్గమైన, అవమానకరమైన చర్య.... టవ్వాలుతో సైతం సుందరీమణుల కాళ్ళని తుడిపించిన అధికారులు... తెలంగాణ సంప్రదాయం అంటూ తప్పుని వెనకేసుకొచ్చిన కాంగ్రెస్..సంప్రదాయం అయితే పసుపు పారాణి పెట్టడం కానీ కాళ్ళు కడగడం. మంత్రి సీతమ్మ అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ... రైతుల ధాన్యం కొనుగోలు మీద లేదు...కల్లాల దగ్గర రైతులు ఏడుస్తూ ఉంటే వారిని పట్టించుకునే నాధుడు లేడు కానీ విదేశీ అందగత్తెలు కోసం 200 కోట్లు ఖర్చు పెట్టడం సభ్య సమాజం క్షమించదు.. అందాల భామల పాదాల దగ్గర... తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెడితే సభ్య సమాజం సహించదు

# రైతు బిడ్డ కు...నీటిపారుదల శాఖ(ఇరిగేషన్)లో( ఏ ఈ) ఇంజనీరింగ్ కొలువు......

## చదువు మొత్తం సర్కారు పాఠశాలలో.

## ఇంజనీరింగ్. (ఏ ఈ) సాధించిన గాజుల పల్లవి...

## రైతు కుటుంబం నుండి. ఇంజనీరింగ్ వృత్తి వైపు పయనం..

## కుటుంబ సభ్యుల ప్రోత్సాహం.. అమ్మానాన్నల సహకారం..

## చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని యువతకు దిశా నిర్దేశం..

## గాజుల పల్లవి ని అభినందించిన.. కుటుంబ సభ్యులు.. గ్రామస్తులు..



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 15: వెంకటాపూర్ (రామప్ప) మండలం..పాపయ్యపల్లి.. గ్రామానికి చెందిన గాజుల పల్లవి సర్కారు కొలువు సాధించాలంటే. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నిరంతరం కష్టపడి చదివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నాడు సర్కారు బడిలో చదివి. నేడు ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) కొలువు సాధించిన వెంకటాపూర్ మండలంలో ని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల పల్లవి విజయ గాధ. పాపయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు..గాజుల రజిత. రాజనర్సయ్యలకు ఒక కుమార్తె. ఒక కుమారుడు. సంతానం కుమార్తె కుమారుడిని చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించారు. వారి చదువుకు ఎలాంటి డోకా లేకుండా వారిని ఉన్నంత విద్యవంతులుగా తీర్చిదిద్దారు.. ప్రస్తుతం పల్లవి ((గ్రూప్ ఫోర్), ములుగు ఆర్డీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హైదరాబాద్ జల సౌదాలో. నీటిపారుదల శాఖలో (ఏఈ ఎలక్ట్రికల్)లేగొండ మండలం..అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ అందుకున్నారు.. చిన్నతనం నుండే చదువుపై ఆసక్తి కనబరిచిన పల్లవిని ఏమాత్రం ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా. చదివించారు. ఆమె తల్లిదండ్రులు... ఈ క్రమంలోనే సర్వాపూర్ స్కూల్లో ఐదవ తరగతి వరకు చదివించి అనంతరం అప్పటి స్కూల్ ఉపాధ్యాయుడు. గోవింద్ రాజ్ కుమార్. సహకారంతో మడికొండ లోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను కరీంనగర్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలసోషల్ వెల్ఫేర్ (సీఈవో). రెసిడెన్షియల్ కళాశాలలో. ఎంపీసీ పూర్తి చేశారు. వృత్తి విద్యా కోర్స్ అయినా బీటెక్. . ఈ.ఈ. ఈ. .వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసింది. అనంతరం పట్టు వదలకుండా నిరంతరం చదివి తన జీవిత లక్ష్యంగాటీఎస్పీఎస్ నిర్వహించిన (గ్రూప్ ఫోర్ లో జూనియర్ అసిస్టెంట్ గా నీటిపారుదల శాఖలో (ఏఈ) అసిస్టెంట్ ఇంజనీర్ అని తన లక్ష్యం అని తల్లిదండ్రులకు తెలియజేయగా వారి పూర్తి సహాయ సహకారాలు అందించారని. అనంతరం పల్లవి మాట్లాడుతూ లక్ష్య సాధనకు అడ్డు కాదని. పట్టుదలతో శ్రమిస్తే. ఏదైనా సాధించవచ్చు అని చెబుతుంది. నేను రైతు కుటుంబంలో నుండి వచ్చిన దాన్ని కనుక సాగునీటి రంగంలో నాకు ఉద్యోగం వచ్చినందుకు ఆనందంగా ఉందని చదివే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. . ఇంతటి పోటీ ప్రపంచంలో రెండు ప్రభుత్వ కొలువు సాధించిన పల్లవిని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల వైపు పయనించాలని అభిప్రాయపడ్డారు..

# కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు: మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు మే 15: నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు. హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో %దీనా% నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారు. కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడి.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసు. గిరిజన సంప్రదాయంలో గుళ్లలోకి కాళ్ళు కడుగుకొని వెళ్లడం సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళ కు నీళ్ళు పోసింది. దానిని పట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బంధనం చేస్తున్నారు. నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా. కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్ ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని ప్రజలు పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? తెలంగాణ పేరునే మీ పార్టీ పేరు లో నుంచి తీశారు కదా. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపించారో తెలుసు.

# సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

## రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు

## సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) మే 15: హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీలు తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని.. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com